


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 27 జనవరి 2026 19 పేజీలు


# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు






**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రాలలో కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొని జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. (వివరాలు లోపలి పేజీల్లో)


















# సూర్య కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి.**

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సూర్య దినపత్రిక కరీంనగర్ యూనిట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యాలయ అవరణలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్రాంచ్ మేనేజర్, బ్యూరో బోనాల వెంకటేష్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 77 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా యూనిట్ కార్యాలయాన్ని సుందరంగ ముస్తాబు చేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశం అని, స్వయంగా రాజ్యాంగాన్ని రూపొందించి అమలులోకి తెచ్చుకొని 76 సంవత్సరాలు పూర్తి చేసుకుని 77వ వసంతంలోకి అడుగు పెట్టడం ఎంతో గొప్ప విశేషం అని అన్నారు. వేడుకలకు హాజరైన రామకృష్ణ కాలనీ ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులకు నోటు బుక్స్, పెన్నులు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు తిరుపతి, డెస్క్ జర్నలిస్టులు జనార్ధన్, మహేష్, వేణు, ఫోటోగ్రాఫర్ రంజిత్ పాల్గొన్నారు.









# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణంలో సోమవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మామిడాలపల్లికి చెందిన మ్యాకల గణేష్ (22), మిరియాల సందీప్ రెడ్డి (20) రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మృతుడి కుటుంబ సభ్యులు ఫిర్యాదులో ఇచ్చిన వివరాల ప్రకారం సోమవారం ఉదయం గణేష్ తన స్నేహితులతో కలిసి బైక్ పార్ట్స్ కొనుగోలు కోసం కరీంనగర్‌కు వెళ్లారు.మధ్యాహ్న సమయంలో కరీంనగర్ హౌసింగ్ బోర్డ్ కాలనీ సమీపంలో రోడ్డు దాటుతున్న స్కూల్ బస్సును బైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గణేష్, సందీప్ రెడ్డికి తలకు తీవ్ర గాయాల య్యాయి.వెంటనే 108 అంబులెన్స్ ద్వారా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, గణేష్, సందీప్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఘటనపై సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేరుకున్నారు.ప్రమాదానికి కారణమైన స్కూల్ బస్సు డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని కోరారు.మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని త్రీ టౌన్ సిఐ తిరుమల్ తెలిపారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

## - గ్రామ గ్రామాన ఎగిరిన మూడు రంగుల జెండా

**సూర్య, హుజురాబాద్**

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం హుజురాబాద్ డివిజన్ లోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, సైదా పూర్, శంకరపట్నం మండలాల్లో గ్రామ గ్రామాన మువ్వన్నెల జెండా ఎగరేసి సంతోషంగా జరుపు కున్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు విద్యాసంస్థల్లో పండుగ వాతావరణం నెలకొంది. పలు విద్యాసంస్థల విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి దేశ నాయకుల వేషధారణలతో చిన్నారులు భారత్ మాతాకీ జై అంటూ పట్టణ పురవీధుల గుండా ప్రభాత్ భేరి చేశారు. అనంతరం జాతీయ పతాకం ఎగరవేసి వందనం చేశారు. మిఠాయిలు పంచిపెట్టి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విజేతలకు



బహుమతులు అందజేశారు. హుజురాబాద్ కేసి క్యాంపు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీవో రమేష్ బాబు, ఏసిపి కార్యాలయంలో ఏసిపి వాసంశెట్టి మాధవి, రవాణా శాఖ కార్యాలయంలో ఎంవిఐ కంచి వేణు, రూరల్ సర్కిల్ కార్యాలయంలో రూరల్ సిఐ పులి వెంకట్ గౌడ్, ఫారెస్ట్ రేంజ్ కార్యాల యంలో రేంజ్ ఆఫీసర్ పులి లతా గౌడ్, కోర్టు కార్యాలయంలో సీనియర్ సివిల్ జడ్జ్ పిబి కిరణ్ కుమార్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జక్కుల నరేందర్, మండల పరిషత్ కార్యాల యంలో ఎంపిడివో సునీత, సర్కిల్ కార్యాల యంలో టౌన్ సిఐ టి. కరుణాకర్, ఏరియా ఆసుపత్రిలో సూపరిండెంట్ డాక్టర్ నారాయణ రెడ్డి, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ శ్రీనివాస్, కార్మిక శాఖ కార్యాలయంలో ఎల్వో చందన, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, ఎక్సైజ్ కార్యాలయంలో ఎక్సైజ్ సిఐ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కిట్స్ కాలేజీలో ప్రిన్సిపల్ డాక్టర్ శంకర్, జూనియర్



కళాశాలలో ప్రిన్సిపాల్ ఆంజనేయ రావు, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా దేవి, సింగిల్ విండో కార్యాలయంలో సీఈఓ వివేక్, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ సుగుణ, కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు, గ్రంథాలయంలో లైబ్రేరియన్ కనక లక్ష్మి, వివిధ కార్మిక సంఘాలు, కుల సంఘాలు వారి వారి కార్యాలయాల ముందు జాతీయ పతాకాలను ఎగురవేశారు.




## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య, వీణవంక**

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరి ంచి విద్యార్థిని, విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. వీణవంక మండలం హిమ్మత్ నగర్ పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి ముగ్గుల పోటీ తో పాటు విద్యార్థుల స్పోర్ట్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ జడల శ్రీకాంత్, ఉప సర్పంచ్ మేక శ్రీనివాస్ పాలకవర్గం పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి జాతీ య జెండాను ఆవిష్కరించి అనంతరం జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జడల శ్రీకాంత్ మాట్లాడుతూ రాజ్యాంగ విలువలను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, విద్య ద్వారా సమాజంలో చైతన్యం, క్రమశిక్షణ, దేశభక్తి పెంపొందు తాయని తెలిపారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశ ారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోనె సత్యం, ఉపాధ్యాయులు వేణు, రవళి, రజిత, వార్డు సభ్యులు చిలువేరు స్వప్న రమేష్, కర్ణకంటి నవ్య భాస్కర్ రెడ్డి, దాసరి రమేష్, బొంతల రవీందర్, గుంపుల రమ గట్టయ్య, రౌసాల వినోద రాజేశ్వరరావు, ఎస్ఎంసి చైర్మన్ లడే రజిత, మాజీ సర్పంచ్ రాజావీర్, నల్ల కొండల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, అంగన్ వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, సిబ్బంది, విద్యార్థులు, స్థానికులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సంఘానికి విరాళం

**సూర్య, హుజురాబాద్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘానికి స్వర్గీయ, రిటైర్డ్ తహశీల్దార్ చింతల సత్యనారాయణ జ్ఞాపకార్థం ఆయన సతీమణి సత్యాలక్ష్మి 25,116 రూపాయలు విరాళశీ అందించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు ఎండి. ఉస్మాన్ పాషా, కార్యదర్శి గంజి జయవర్ధన్, దుర్గాజి, వి. లక్ష్మయ్య, చారుదత్, రాం రెడ్డి, ప్రభాకర్, నర్సయ్య, రాజయ్య, లక్ష్మీనారాయణ, గణపతి రెడ్డి, శ్రీహరి పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సామాజిక సర్వే

**సూర్య, హుజురాబాద్ రూరల్**




హుజురాబాద్ మండలం శాలపల్లి - ఇందిరానగర్ గ్రామంలో జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సోమవారం సామాజిక సర్వే నిర్వహించారు. శిబిరంలో ఆరవ రోజు ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రమేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ ఎంబాడీ రవి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇంటింటా తిరుగుతూ ప్రజల నుండి సమాచారం సేకరించారు. అనంతరం జరిగిన సభలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. తిరుపతయ్య మాట్లాడుతూ విద్యార్థులు మానవ హక్కులను భావితరాలకు అందించాలని అన్నారు. ప్రాథమిక హక్కులు, బాధ్యతల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోడిగూటి కిరణ్, లోఖండే రవిందర్, అధ్యాపకులు రాజ కుమార్, సాయి కుమార్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన మువ్వెన్నెల జెండా

**సూర్య, వీణవంక**

రిపబ్లిక్ డే సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వీణవంక యందు సొసైటీ కార్యదర్శి చందుపట్ల ప్రకాశ్ రెడ్డి జాతీయ పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది. అదే విధంగా సహకార బ్యాంకు నందు మేనేజర్ బెజ్జంకి అభిలాష్ పథకావిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## వీణవంకలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ పార్టీ కార్యాలయాలు, కుల సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, రాజ్యాంగ ఫలాలను స్మరించుకున్నారు.

**- ముఖ్య అతిథులు - జెండా ఆవిష్కరణ...**

మండల తహశీల్దార్ రాజమల్లు, ఎస్ఐ ఆవుల తిరుపతి, ఎంపీడీవో శ్రీధర్ తమ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, విధులను ప్రతి పౌరుడు గౌరవించాలని కోరారు. ?రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి జెండాను ఆవిష్కరించారు.బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ?వివిధ కుల సంఘాల నాయకులు కూడా తమ తమ సంఘ భవనాల వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం మన స్వేచ్ఛా పోరాట స్ఫూర్తికి ప్రతీక అని కొనియాడారు. సత్యం, అహింస, శాంతి, సంఘీభావం వంటి గొప్ప ఆదర్శాలకు మనం పునః అంకితం కావాలని పిలుపునిచ్చారు. సార్వత్రిక సోదరభావంతో దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ?ఈ వేడుకల్లో విద్యార్థులు, వివిధ సంఘాల నాయకులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని జాతీయ గీతాన్ని ఆలపించారు.

## జీపి కార్మికులకు బట్టల పంపిణీ

**సూర్య, వీణవంక**




వీణవంక మండలం హిమ్మత్ నగర్ లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణలో జరిగిన జెండా కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ 2వ వార్డు సభ్యురాలు నవ్య - భాస్కర్ రెడ్డి వారి స్వంత ఖర్చుతో గ్రామ పంచాయతీ సిబ్బంది అందరికి శాలువాలతో సన్మానం చేసి వారికి దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీకాంత్, ఉప సర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోనె సత్యం, ఉపాధ్యాయులు వేణు, రవళి, రజిత, అంగన్ వాడి కార్యకర్తలు, ఆశ కార్యకర్త, మాజీ సర్పంచ్ రాజవీరు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## పోతిరెడ్డిపల్లిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు గ్రామ సర్పంచ్ గజ్జెల మొగిలయ్య ఆధ్వర్యంలో జరగగా సర్పంచ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గ్రామ ప్రజలందరికి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇటీవల సిఆర్?పీఎఫ్ జవానుగా ఉద్యోగం సాధించిన గ్రామ యువకుడు మహేష్? ను సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ పెద్దలు శాలువాతో ఘనంగా సన్మానించారు. దేశ సేవకు ఎంపికైన మహేష్ గ్రామానికి గర్వకారణమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పరిపాటి లక్ష్మారెడ్డి, ఉప సర్పంచ్ రాపర్తి సంధ్య, వార్డు సభ్యులు ఐలవేణి కుమార స్వామి, చందుపట్ల శ్రీధర్ రెడ్డి, ఐలవేణి సమత, తాళ్లపెల్లి పుష్పలీల, చేపూరి శ్రీకాంత్, నరకుడు రమేష్, రాసపెల్లి మమత, కొలిశెట్టి సుమన్, గెల్లు అశోక్, గ్రామ పాలకవర్గం, గ్రామ యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తెలంగాణ హాకీ జట్టు కోచ్ గా విక్రమ్, మేనేజర్ గా శ్యామ్ లు ఎంపిక

**సూర్య, హుజురాబాద్**





త్వరలో ఝార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీలో జరిగే 69వ ఎస్జీఎఫ్ఐ జాతీయ స్థాయి అండర్ - 17 హాకీ పోటీలకు తెలంగాణ హాకీ బాలుర జట్టు టీం కోచ్ గా మోటపోతుల విక్రమ్, మేనేజర్ గా సాదుల శ్యాం కుమార్ లు ఎంపికయ్యారు. ఈనెల 27 నుండి 31 వరకు రాంచీలో జాతీయ స్థాయి అండర్ - 17 హాకీ పోటీలు జరగనుండడంతో హుజురాబాద్ పట్టణానికి చెందిన మోటపోతుల విక్రమ్ తెలంగాణ హాకీ టీం కోచ్ గా, జట్టు మేనేజర్ గా సాదుల శ్యాం కుమార్ లను ఎంపిక చేశారు. హాకీలో వీరు చూపుతున్న ప్రతిభ క్రీడా అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని గుర్తించి వీరిని ఎంపిక చేశారు. వీరు ఎంపిక పట్ల హుజురాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షులు తోట రాజేంద్ర ప్రసాద్, హాకీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు బండ శ్రీనివాస్, క్లబ్ మాజీ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, కార్యదర్శి తిరుపతి, గంగిశెట్టి ఉమామహేశ్వర్, భూసారపు శంకర్, వేముల రవి కుమార్, యూసుఫ్, ఎండి. సజ్జు, మాటూరి రాజేష్, ఎన్. సాయికృష్ణ, కాయంకంటి రాజేష్, గుడ్డేలుగుల ప్రదీప్, సబ్బని విక్రం, వినయ్, వంశీ, విపుల్, బన్ని, రాజ్ కుమార్, మతిన్, మధు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# సిరిసిల్లలో మిన్నంటిన గణతంత్ర సంబరాలు

**- సంక్షేమ పథకాలే ప్రభుత్వ లక్ష్యం**

**- జాతీయ జెండా ఆవిష్కరణలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**సూర్య రాజన్న సిరిసిల్ల**

జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి ఆమె ప్రసంగించారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో లక్షా 26 వేల మంది రైతులకు 149 కోట్ల రైతు భరోసా, 46 వేల మందికి పైగా రైతులకు 370 కోట్ల రుణమాఫీ వర్తింపజేశామన్నారు. జిల్లాలో మహిళలు ఇప్పటివరకు 3.59 కోట్ల ఉచిత ప్రయాణాలు సాగించారని, 93 వేల కుటుంబాలకు 500లకే గ్యాస్ సిలిండర్ అందుతోందని వెల్లడించారు. వేములవాడలో 200 కోట్లతో



యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల మంజూరైందని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య 51 శాతానికి పెరిగిందని వివరించారు.సిరిసిల్ల పట్టణంలోని నేత కార్మికుల కోసం 50 కోట్లతో నూలు బ్యాంక్ ఏర్పాటు చేయడంతో పాటు, 6.22 కోట్ల మీటర్ల ఇందిరమ్మ చీరల ఆర్డర్లు ఇచ్చి ఉపాధి కల్పిస్తున్నామని వివరించారు. జిల్లాలో 7,408 ఇండ్లు మంజూరు కాగా, ఒక్కో ఇంటికి 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు.

**-ప్రత్యేక ఆకర్షణగా శకటాలు.. ప్రదర్శనలు...**

వేడుకల్లో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖల అభివృద్ధిని ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన శకటాలు, స్టాళ్లు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి నృత్యాలు అలరించాయి.అనంతరం విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 273 మంది అధికారులు, సిబ్బందికి ఇంచార్జి కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందజేశారు. లబ్ధిదారులకు స్కూటీలు, విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీవోలు మరియు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.







# వాడవాడల ముువ్వన్నెల జెండా రెపరెపలు

**- ఘనంగా 77వ ఘణతంత్ర దినోత్సవ వేడుకలు - జాతీయ జెండాను ఎగురవేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు**

**సూర్య గంభీరావుపేట**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల వ్యాప్తంగా వాడవాడల,ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో, గ్రామపంచాయతీలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆయా ప్రజా ప్రతినిధులు నాయకులు అధికారులు ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ మారుతి రెడ్డి, మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో రాజేందర్, మేజర్ గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ మల్లు గారి



పద్మ, స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై అనిల్ కుమార్, అంగన్ వాడి కేంద్రాల వద్ద అంగన్వాడీ టీచర్లు, ఆర్.ఎం.పి పి.ఎం.పి అసోసియేషన్ వద్ద అధ్యక్షుడు సత్యనారాయణ,రాజకీయ పార్టీల కార్యాలయాల వద్ద ఆయా పార్టీల అధ్యక్షులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులు,చిన్నారులు రంగురంగుల దుస్తులు ధరించి స్వాతంత్ర సమర యోధుల వేషధారణతో చేసిన ర్యాలీ పట్టణ ప్రజలను ఆకట్టుకుంది. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శిలు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు

**- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం (తెలంగాణ భవన్)లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన నాయకులు, కార్యకర్తలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధం



గా, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో మరియు ప్రజల గొంతుకగా నిలవడంలో బీఆర్ ఎస్ పార్టీ పోషిస్తున్న కీలక పాత్రను ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు జిందం చక్రపాణి, మాజీ మున్సిపల్ చైర్మన్ జిందం కళా చక్రపాణి, బీఆర్ఎస్ సీని యర్ నాయకులు గూడూరి ప్రవీణ్, మాజీ కౌన్సిలర్ గుండ్లపల్లి పూర్ణచందర్ తో పాటు పార్టీకి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. జై భారత్.. జై తెలం గాణ నినాదాలతో తెలంగాణ భవన్ ప్రాంగణం మారుమోగింది.

## వేములవాడ రూరల్ పోలీసులకు ప్రశంసలు

**సూర్య, వేములవాడ**

వేములవాడ రూరల్ పోలీసుల ఉత్తమ పనితీరుకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ మహేష్ బి గితే, జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ ప్రశంషా పత్రాలు అందించారు. వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం, కానిస్టేబుల్‌లు రాజశేఖర్, తిరుపతి, వెంకటేష్‌ల ఉత్తమ పని తీరుకు ప్రశంషా పత్రాలు అందుకున్నారు.



## ఇంచార్జ్ కలెక్టర్ చేతుల మీదుగా... ప్రశంస పురస్కారం అందుకున్న ధరణి ఆపరేటర్ అనిల్

**సూర్య బోయినపల్లి**



గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో బోయినపల్లి మండల తహసిల్దార్ కార్యాలయంలో ధరణి ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న అనిల్‌కు జిల్లా స్థాయి ప్రశంసా పురస్కారం అవార్డు అందించిన జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గరిమ అగ్రవాల్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. రెవెన్యూ అధికారులు,ప్రజా ప్రతినిధులు అనిల్‌ను అభినందించారు.

## బీసీ భవన్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ అట్టడుగు వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందాలని పర్శ హన్మాండ్లు ఆకాంక్షించారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య ఇల్లంతకుంట**



మండలంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎండి ఫారుక్,మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి,మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ శశికళ, పోలీస్ స్టేషన్లో ఎస్సై సిరిసిల్ల అశోక్,వ్యవసాయ శాఖ,ఐకేపి,కార్యాలయాల్లో అధికారులు, మండలంలోని అన్నీ గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, గ్రామాల్లోని కుల సంఘాల వద్ద అధ్యక్షులు, కార్యదర్శులు, జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

## సిరిసిల్లలో ఉచిత వైద్య శిబిరం

**సూర్య సిరిసిల్ల టౌన్**



కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో సోమవారం సిరిసిల్ల పట్టణం 34వ వార్డులో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో 120 మందికి ఆసుపత్రి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ప్రకాష్ వైద్య పరీక్షలు చేశారు.అవసరమైన వారికి షుగర్,బీపీ,ఈసీజీ పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు.ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మెడికవర్ ఆసుపత్రిలో పండుగలు, సెలవులతో సంబంధం లేకుండా 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు.ఈ వైద్య శిబిరంలో శ్రీధర్, విష్ణు, మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, శ్రీకాంత్, లక్ష్మిరాజం తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు బుక్స్ పంపిణీ

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకుడు ఇర్ఫాన్ షేక్ తిప్పాపూర్‌లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో 8వ తరగతి, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్ పంపిణీ చేశాడు. ఈ కార్యక్రమంలో పండుగ హరీష్, నేరెళ్ళ సాయి, అక్కపెల్లి వివేక్, నేరేళ్ల రాజు, మాధవ రెడ్డి, అజయ్, సన్నీ, మనోజ్, అవినాష్, నాగరాజు, ఎండి షఫీ, రాజ్ కుమార్, ప్రవీణ్, మహేష్, చిన్ని, వినయ్, సాయి, రింగ్, సూర్య తేజ ఉన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



### జగిత్యాల పరేడ్ గ్రౌండ్‌లో
# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- జాతీయ జెండా పతాకావిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్**

**- విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 125 మంది ఉద్యోగులకు ప్రశంస పత్రాలు ప్రదానం**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. జాతీయ గీతాలాపనతో, సైనిక బ్యాండ్‌ల మధ్య జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు, పరేడ్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశ పౌరులకు సమాన హక్కులు, బాధ్యతలు కల్పిస్తుందని పేర్కొన్నారు. జిల్లాలో వ్యవసాయం, ఆరోగ్యం, విద్య, గ్రామీణాభివృద్ధి, పౌరసేవలు, సంక్షేమ పథకాలు ఇతర విభాగాల్లో సాధించిన పురోగతి పై ఆయన విభాగాల వారీగా ఉపన్యాసించారు. వ్యవసాయ రంగంలో రైతులకు మద్దతు ధరలు, పంట బీమా, సన్న రకం వడ్లకు బోనస్, రైతు సేవా కేంద్రాలు ప్రభావవంతంగా పనిచేస్తున్నాయని తెలిపారు. ఖరీఫ్-రబీ సీజన్లలో పంటల విస్తీర్ణం పెరిగినట్టు వివరించారు. మార్కెట్ యార్డుల్లో చెల్లింపులు పారదర్శకంగా జరిగాయని పేర్కొన్నారు. ఆరోగ్యరంగంలో జిల్లాలో మాతృ శిశు ఆరోగ్యం, అంగన్వాడీ సేవలు సమర్థవంతంగా సాగుతున్నాయని తెలిపారు. విద్యా రంగంలో పాఠశాలల మౌలిక సదుపాయాల పెంపు, డిజిటల్ బోధన, లైబ్రరీలు లాబ్‌ల ఏర్పాటుతో విద్యార్థుల అకాడమిక్ వాతావరణం మెరుగుపడినట్టు వివరించారు. బాలికల విద్య ప్రోత్సాహానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామీణాభివృద్ధిలో పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం, రోడ్లు, డ్రైనేజీలు, లైటింగ్, త్రాగు నీటి సరఫరా వంటి పౌరసేవలు అమలు అవుతు న్నాయని తెలియజేశారు. పట్టణాభివృద్ధిలో రోడ్లు, స్వచ్ఛ భారత్ కార్యక్రమం, ట్యాంకుల పునరుద్ధరణ, పారిశుద్ధ్య చర్యలు అమలు అవుతున్నాయని వివరించారు. విధుల్లో ప్రతిభ కనబరిచిన వివిధ ఆయా శాఖల ఉద్యోగులకు ప్రశంస పత్రాలు బహుమతులు అందజేశారు. ప్రతి ఉద్యోగి విధి నిర్వహణ అంటే పవిత్ర బాధ్యత. ప్రజా సేవ అంటే నమ్మకం నిలబెట్టడం" అంటూ పేర్కొన్నారు. ఉద్యోగులు మరింత బాధ్యతగా విధులు నిర్వర్తించి అభివృద్ధిలో జిల్లాను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపాలన్నారు.



**- ప్రభుత్వ శాఖల స్టాళ్లు ప్రధాన ఆకర్షణ**

వ్యవసాయ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, మహిళా, పిల్లల దివ్యాశీగుల వయోవృద్ధుల ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా), తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, ఎస్సీ, ఎస్టీ, బి. సి మైనార్టీ సంక్షేమ శాఖ, జగిత్యాల జిల్లా పోలీస్ వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లు ప్రజల దృష్టిని ఆకర్షించాయి. సంక్షేమ, ఆరోగ్యం, పింఛన్లు, వ్యవసాయం, విద్య, పౌరసరఫరాల పథకాల అమలు వివరాలు, గణాంకాలు, ఫోటో డాక్యుమెంట్స్ ప్రదర్శించబడగా జిల్లా కలెక్టర్ స్టాళ్లను సందర్శించి శాఖల వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు స్టాళ్లను ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, బి. రాజ గౌడ్, ఆర్డీవో మధు సూదన్, కలెక్టరేట్ ఏ.వో షాదబ్ హకీమ్ జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, సమబంధిత కార్యాలయాల సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.







## కలెక్టర్ క్యాంప్ ఆఫీస్, జెడ్పి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పాలనాధికారి బి.సత్య ప్రసాద్ కలెక్టర్ క్యాంప్ ఆఫీస్, జిల్లా పరిషత్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో పోలీసుల గౌరవ వందనాన్ని జిల్లా కలెక్టర్ స్వీకరించి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలె క్టర్లు బి.ఎస్ లత,బి.రాజ గౌడ్,ఆర్డీవో మధు సూదన్,జెడ్పి సి.ఈ.ఓ గౌతమ్ రెడ్డి, డిప్యూటీ సిఈవో పి.నరేష్, కలెక్టరేట్ ఏవో షాదబ్ హకిమ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి కుర్చీలు అందజేత

**సూర్య వెల్గటూర్**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం శాఖపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాలకు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ బోడకుంటి అశోక్ రూ.4 వేల విలువ గల 20 కూర్చులను సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కోత్త హరీష్, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్, విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

## రాయికల్ ఐజేయు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలం టియుడబ్ల్యూజే (ఐజేయు) నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గుర్రాల వేణు, ప్రధాన కార్యదర్శిగా నాగమల్ల శ్రీకర్, కోశాధికారిగా మచ్చ శేఖర్, ఉపాధ్యక్షులు వాసరి రవి, సహాయ కార్యదర్శిగా గంగాధరి సురేష్,కార్యవర్గ సభ్యులుగా వాసం లింబాద్రి,అనుపురం లింబాద్రిగౌడ్, తీగుల్ల గోపి,ఎద్దండి జితేందర్, ఓరుగంటి భీమరాజు, అందే రంజిత్ కుమార్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూ-ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ



చారి, ఉపాధ్యక్షుడు గడ్డల హరికృష్ణ, కోశాధికారి సిరిసిల్ల వేణు గోపాల్, కార్యవర్గ సభ్యులు నాగిరెడ్డి రఘుపతి, పాత్రికేయులు సింగిడి శంకర్, ఎనుగంటి రవి, పటేల్ నరేందర్, బొంగోని శ్రీనివాస్, సింగని శ్యాంసుందర్, ఉరుమడ్ల సంజీవ్, మామిడిపల్లి లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ఉత్తమ మండల విద్యాధికారి సేవ పురస్కారం

**సూర్య కోరుట్ల**



డెబ్బై ఏడవ గణతంత్ర దినోత్సవ పురస్కరించుకుని కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఉత్తమ మండల విద్యాధికారిగా పురస్కారం ప్రశంస పత్రంను అందుకున్న కోరుట్ల మండల విద్యాధికారి గంగుల నరేశం కలెక్టర్ సత్య ప్రసాద్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. కోరుట్ల మండలములోని ఉపాధ్యాయుల మరియు విద్యార్థుల మధ్య వారధిగా ఉంటూ పాఠశాలల అభివృద్ధికి అహర్నిశలు పాటు పడుతున్నందుకు ఉత్తమ సేవ పురస్కారం అందుకున్న సందర్భంగా జిల్లా విద్యాధికారి కే రాము,సెక్టోరల్ అధికారులు అభినందనలు తెలియజేశారు.

## బిసి సంఘాల ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య జగిత్యాల అర్బన్**



బిసి, ఎస్సి, ఎస్టీ జేఏసి ఆధ్వర్యంలో 77వ గణ తంత్ర దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగ రథ యాత్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. గత 14 సంవత్సరాలుగా రాజ్యాంగ విలువలు బోధిస్తూ సాగుతుంది. ఈ రథయాత్ర డా.విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. 90% అధికారానికి రావాలని రాజ్యాంగాన్ని అమలు చేసే పరిపక్వత మాకే ఉంది అని జిల్లా అధ్యక్షుడు మనాల కిషన్,జిల్లా ఇంచార్జి దువ్వాక శివ అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీకాంత్ గౌడ్, అనిల్, ఉపేంద్ర, ఆశ్రఫ్, చైతన్య, గంగరాజం పాల్గొన్నారు.

## రామకృష్ణ విద్యా సంస్థల వారి ఆధ్వర్యంలో భారీ జాతీయ పతాక ర్యాలీ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల పట్టణానికి చెందిన రామకృష్ణ విద్యాసంస్థలైన రామకృష్ణ డిగ్రీ కళాశాల,ఎన్ఎస్‌వి డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల విద్యార్థులచే 550 మీటర్ల పొడవైన భారీ జాతీయ పతాకాన్ని సుమారు 1000 మంది విద్యార్థులతో జగిత్యాల పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు చేశారు. అతి పొడవైన జాతీయ పతాక ఊరేగింపును పట్టణ ప్రజలు ఆసక్తిగా, ఆశ్చర్యంగా తిలకించినారు. జగిత్యాల పట్టణంలో మొట్టమొదటిసారిగా ఇలాంటి కార్యక్రమాన్ని రామకృష్ణ విద్యాసంస్థలు నిర్వహించడం గర్వకారణం అని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో, ప్రజలలో దేశభక్తిని పెంచేందుకు తోడ్పడతాయని విద్యాసంస్థల చైర్మన్ యాద రామకృష్ణ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌వి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పల్లెర్ల నరేష్, రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్, ఎన్ఎస్‌వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గోపు మునిందర్ రెడ్డి, కస్తూరి మల్లికార్జున్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగం సాధించిన యువకునికి ఘన సన్మానం

**సూర్య ఎండపల్లి**



ఇటీవల విడుదలైన స్టాఫ్ సెలక్షన్ కమిషన్ సిఆర్పిఎఫ్ ఉద్యోగం సాధించిన మండలంలోని ఉండేడ గ్రామానికి చెందిన గుంటి అరవింద్ ను గ్రామ సర్పంచ్ ఆవుల మమత తిరుపతి, ఉప సర్పంచ్ పోతు రవి, పదవ తరగతి మిత్ర బృందం గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువకుల తల్లిదండ్రులు, యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు. కాగా ఉద్యోగానికి ఎంపికైన అరవింద్‌కు గ్రామస్తుల నుండి అభినందనలు వెలువెత్తుతున్నాయి.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

మంగళవారం 27 జనవరి 2026 5


# అభివృద్ధి పథంలో జిల్లా... సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికీ

**- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**- జాతీయ జెండా ఆవిష్కరణలో కలెక్టర్ సందేశం**



**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ పని తీరు ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, తో కలిసి పాల్గొని పోలీసు గౌరవం వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై కలెక్టర్ తన సందేశం ఇచ్చారు. అర్హులైన నిరు పేద కుటుంబాలకు రేషన్ అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం నూతనంగా 24 వేల 603 రేషన్ కార్డులు జారీ చేయడం ద్వారా అదనంగా 86,734 మంది పేదలు రేషన్ ద్వారా సన్న బియ్యం పొందుతున్నారని, ఖరీఫ్ 2024-25 సీజన్ కు సిఎంఆర్ రైస్ డెలివరి 100 శాతం పూర్తి చేసి పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందని కలెక్టర్ పేర్కొన్నారు.వ్యవసాయ రంగం ఆధునీకరించేందుకు ప్రభుత్వ వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని పునః ప్రారంభించి, జిల్లాలో 61 మంది రైతులను ఎంపిక చేసి 23 లక్షల 36 వేల రూపాయల సబ్సీడితో వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేశామని పేర్కొన్నారు. 46 వేల 507 మంది రైతుల నుండి 3 లక్షల 10 వేల 450 మెట్రిక్ టన్నుల సన్న వడ్లు కొనుగోలు చేసి 137 కోట్ల 81 లక్షల బోనస్ రైతుల ఖాతాలలో జమ చేశామని అన్నారు. జిల్లాలో కోటి 68 లక్షల రూపాయల సబ్సీడితో మరో 3180 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట విస్తరించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.





మహాలక్ష్మీ పథకం క్రింద జిల్లాలోని 1,18,781 మంది లబ్దిదారులకు 9,30,027 గ్యాస్ సిలిండర్లను 26 కోట్ల 31 లక్షల సబ్సీడితో 500 రూపాయలకే పంపిణీ చేశామని, ఆర్టిసి బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడం ద్వారా 169 కోట్ల 29 లక్షల రూపాయలను ఆదా చేసినట్లు తెలిపారు. జిల్లాలో నిరుపేదలకు 6166 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి లబ్దిదారులకు ప్రతి వారం నిర్మాణ పురొగతి ఆధారంగా నిధులు విడుదల చేస్తున్నామని అన్నారు.గృహజ్యోతి పథకం క్రింద జిల్లాలో 200 యూనిట్లకు లోబడి విద్యుత్తును వినియోగిస్తున్న 1,34,896 మంది కుటుంబాలకు 111 కోట్ల 55 లక్షల సబ్సీడి భరించి జీరో బిల్ జారీ చేశామని అన్నారు. టీజీ రెడ్కో ద్వారా మంథని, నంది మేడారం, శ్రీరాంపూర్, అప్పన్నపేట లో 12 కోట్ల రూపాయల వ్యవయంతో 1 మెగా వాట్ సామర్థ్యం చొప్పున విద్యుత్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. "గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యం" అని చెప్పిన మహాత్మ గాంధీ స్ఫూర్తితో 2025-26 ఆర్థిక సంవత్సరంలో నరేగా క్రింద జిల్లాలో 66 కోట్ల 63 లక్షలు ఖర్చు చేసి 45 వేల 695 కుటుంబాలకు ఉపాధి చేకూర్చామని, జిల్లాలో 7716 మంది స్వశక్తి సంఘాలకు 477 కోట్ల 86 లక్షల రూపాయల బ్యాంకు లింకేజ్ రుణాలను, వడ్డి లేని రుణాల పథకం క్రింద 8 కోట్ల 48 లక్షల నిధులు విడుదల చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మహిళలకు ఆర్థిక, వ్యాపార నిర్వహణలో శిక్షణ ఇచ్చుటకు పెద్దపల్లి లోని రంగంపల్లి వద్ద వీ- హబ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశాం.తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు విప్లవాత్మక సంస్కరణలు చేపట్టింది. రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద మన జిల్లాలో 91 కోట్ల 14 లక్షలు ఖర్చు చేస్తూ 37 వేల 53 మంది రోగులకు శస్త్ర చికిత్సలు నిర్వహించాం. 23 కోట్ల 75 లక్షలతో గోదావరిఖని ఆసుపత్రి వద్ద చేపట్టిన 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్, నంది మేడారంలో 5 కోట్ల 75 లక్షలతో చేపట్టిన 30 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి చేశామని, 51 కోట్లతో జిల్లా కేంద్రంలో చేపట్టిన 100 పడకల ఆసుపత్రి, 22 కోట్లతో మంథనిలో చేపట్టిన 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు.187 కోట్ల 23 లక్షల డి.ఎం.ఎఫ్.టి నిధులతో ఆర్ అండ్ బీ శాఖ ద్వారా 18 కొత్త రొడ్లు, 119 కోట్లతో కునారం ఆర్.ఓ.బి, 160 కోట్ల 30 లక్షల రూపాయలతో గోదావరిఖని లో చేపట్టిన 350 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయని అన్నారు. 2025-26 సంవత్సరంలో 18 జాబ్ మేళాలు నిర్వహించి 290 మంది యువతకు ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు .అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 16 కోట్ల 77 లక్షల ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పించామని, 41 లక్షలతో 468 పాఠశాలలకు గ్యాస్ సిలీండర్ లు, స్టవ్ లను పంపిణీ చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఎస్టీ, ఎస్సి, బీసీ, మైనార్టీ గురుకుల ద్వారా విద్యార్థులకు పాటు పౌష్టిక ఆహారం అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీలకు విజయవంతంగా ఎన్నికలను నిర్వహించి, నూతనంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు సభ్యులకు పంచాయతీ పరిపాలన పై ప్రత్యేక శిక్షణ అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిపి రాంరెడ్డి, అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, డి.వేణు, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ప్రజా ప్రతినిధులు,జిల్లా అధికారులు, పోలీస్ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ కష్టాలకు చెక్... ఆధునిక సిగ్నలింగ్ వ్యవస్థను ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

నిత్యం పెరిగిపోతున్న వాహనాల రద్దీ క్రమబద్ధీకరించేందుకు పెద్దపల్లి, సుల్తానాబాద్ పట్టణాలలో ఏర్పాటుచేసిన ట్రాఫిక్ సిగ్నల్స్‌ను సోమవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్, ఇతర అధికారులతో కలిసి ప్రారంభించారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కూనారం రోడ్డు చౌరస్తా వద్ద 5 లక్షలతో, సుల్తానాబాద్ పూసాల రోడ్డు చౌరస్తాలలో నూతనంగా 5 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన సిగ్నల్ వ్యవస్థను వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించి, ప్రజలకు సులభతరమైన ప్రయాణాన్ని అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ జంక్షన్ వద్ద వాహనదారులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించి యుద్ధప్రాతిపదికన ఈ సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేయించామని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని, పోలీస్ శాఖకు ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాష్ రావు, సిఐలు సుబ్బారెడ్డి, ప్రవీణ్ కుమార్, అనిల్, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, తిప్పరాజు రమేష్, సర్కిల్ పరిధిలోని ఎస్సైలు, అధికారులు నాయకులు పాల్గొన్నారు.




# పద్మశాలీల అభివృద్ధి కృషి

**- ఎమ్మెల్యే విజయ రమణారావు**

**సూర్య-సుల్తానాబాద్**



పద్మశాలీల అభివృద్ధికి కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఆదివారం పట్టణంలోని శ్రీనివాస చేనేత సంఘం కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే విజయ రమణారావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ పద్మశాలీల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. గాంధీనగర్ చేనేత సంఘం రుణాలను మాఫీ చేయించి, చేనేత సంఘానికి పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే విజయ రమణారావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, 10 వ కౌన్సిలర్ అభ్యర్థి అంతటి పుష్పలత, కాంగ్రెస్ నాయకులు సాయిరి మహేందర్, గుండా మురళి, పల్లా సురేష్, మెరుగు యాదగిరి, సామల రాజేంద్ర ప్రసాద్,కామని వెంకటేశం, దాసరి శంకరయ్య, దూడం శంకరయ్య, సముద్రాల విష్ణు, గోలి శ్రీనివాస్, ఆడెపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకు ప్రశంస పత్రం అందించిన సిపి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగుండం పోలీస్ కమిషనరేట్ లో పనిచేస్తున్న హోంగార్డు కొత్త మల్లేష్‌కు ఉత్తమ ప్రతిభ ఉద్యోగిగా ఎంపికయ్యారు. ఈ మేరకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రశంసా పత్రం అందించారు. సెంటినరీ కాలనీ కి చెందిన ఈయనను కమిషనర్ తో పాటు అడ్మిన్ డీసీపీ కొండెల శ్రీనివాస్ అభినందించారు. విధి నిర్వహణలో సక్రమంగా పని చేసినందుకు ఈ ప్రశంసా పత్రం అందించారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు బీరువా అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**




కమాన్ పూర్ మండలంలోని రొంపికుంట గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన బాద్రపు శంకర్ బీరువాను తన సొంత డబ్బులతో కొనుగోలు చేసి పాఠశాలకు సోమవారం అందజేశారు. ఈ బీరువా పాఠశాల అవసరాలకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుమ్మడి శ్రీనివాస్, ఉప సర్పంచ్ ముత్యం శ్యామ్ సుందర్, మాజీ సర్పంచ్ కుందారపు బాపు, మా.ఈ ఉప సర్పంచ్ గుమ్మడి సతీష్, నాయకులు కొండి శంకర్, కొండి అనిల్, కొయ్యడ కుమార్, కుందారపు శ్రవణ్, జంగిలి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- ముువ్వన్నెల జెండా ఆవిష్కరించిన సర్పంచులు,అధికారులు**

**సూర్య జూలపల్లి**



మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పాఠకుల అనూష,తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గిరి,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పద్మజ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ కార్యాలయంలో డీఈ రాజమౌళి,పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సనత్ కుమార్,ఎమ్మార్సీలో ఎంఈఓ సరస్వతి, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ విశ్వప్రసాద్,బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, మహిళ సమైక్యలో ఏపిఎం సుధాకర్,మార్కెట్ కమిటీలో వైస్ చైర్మన్ కొమ్మ పోచాలు,పెద్దాపూర్ గ్రామపంచాయతీలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు తొగరు శ్రీనివాస్,ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ వూటూరి సరిత,ఆయా గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు, ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు,వివిధ సంఘాల ప్రతినిధులు గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# ఎమ్మెల్యే వ్యాఖ్యలపై వెల్లువెత్తిన ఆగ్రహం

## - చర్యలకై దళిత సంఘాల నేతల డిమాండ్?

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ మహిళలను రేప్ చేస్తే పుణ్యం వస్తుందంటూ మహిళలను కించపరుస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని వివిధ దళిత సంఘాల నేతలు డిమాండ్ చేశారు. సోమవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నేతలు మాట్లాడుతూ మధ్యప్రదేశ్ రాష్ట్రంకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే పూల్ సింగ్‌బరయ్యా చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమైనవని వారు మండిపడ్డారు. రాజ్యంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యంగంతోనే దేశంలో ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు అందుతున్నాయ




న్నారు. ముఖ్యంగా స్త్రీలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించేలా రాజ్యంగంలో మహిళల రక్షణ కోసం ప్రత్యేక ఆర్టికల్స్‌ను అంబేద్కర్ పొందుపర్చారన్నారు. ఐతే కొంతమంది మూర్ఖులు రాజ్యంగ స్ఫూర్తిని తుంగలో తొక్కుతూ భారత రాజ్యంగం అమలుల్లోకి వచ్చి 77 సంవత్సరాలు అవుతున్నా, నేటికి ఎస్సీ, ఎస్టీ, బీసీలపై అగ్రనేతల దురహంకారం తగ్గటం లేదని వాపోయారు. మహిళలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నామని, అందులో భాగంగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మీ అంబేద్కర్ పుస్తకం అందించి ఘన సన్మానించమన్నారు. ఈకార్యక్రమంలో ఆల్ ఎంప్లాయిస్ సోసైటీ ఫౌండర్ లింగమల్ల శంకరయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, పెద్దపల్లి జిల్లా ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కొంకటి లింగమూర్తి, మహిళ సంఘం నాయకురాలు ఎస్.రామలక్ష్మీ, ఈ.భాగ్యలక్ష్మి, పీ.విజయ, ఎండీ సూర్య, శీర్ష పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర కాలనీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ నగర పాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాలనీ అధ్యక్షులు చిందం నరసయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ బాధ్యులు సుధాకర్ రెడ్డి, రాజిరెడ్డి, బొంతల రాణి, చిందం అంజి, నరాల ప్రవీణ్, బొంతల కళ్యాణ్ చంద్ర పాల్గొన్నారు.

## ఎనిమిదో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షునిగా చల్లా మహేందర్ నియామకం

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ నగరంలోని ఎనిమిదో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షునిగా చల్లా మహేందర్‌ను నియమించారు. ఈ సందర్భంగా నగర పార్టీ అధ్యక్షులు చల్లా హరి శంకర్ మహేందర్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. నియామకం అనంతరం చల్లా మహేందర్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణ రావు, నగర అధ్యక్షులు చల్లా హరి శంకర్, రాష్ట్ర నాయకులు దేవేందర్ రెడ్డి, స్వామి రెడ్డి తదితర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఎనిమిదో డివిజన్‌లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించేందుకు పార్టీ శ్రేణులు సమిష్టిగా కృషి చేస్తామని ఆయన తెలిపారు.

## శాతవాహన విశ్వవిద్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**



శాతవాహన విశ్వవిద్యాలయంలోని పరిపాలన భవనంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ఉపకులపతి మాట్లాడుతూ రాజ్యాంగ విలువలను అవగాహన చేసుకుని విద్య, పరిశోధన, క్రీడలు, మౌలిక వసతుల అభివృద్ధిలో విశ్వవిద్యాలయాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. వచ్చే విద్యా సంవత్సరానికి వ్యాయామ విద్య అర్హత పరీక్ష నిర్వహణకు అనుమతి లభించిందని, క్రీడా మైదానం ఆధునీకరణతో పాటు గ్యాలరీ నిర్మాణం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్వెటర్లు పంపిణీ చేసిన ఎన్నారై

**సూర్య, ఇల్లందకుంట**



77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సంఘమిత్ర సొసైటీ ఫౌండర్ సరిగొమ్ముల హరిప్రసాద్ (ఎన్నారై) ఆధ్వర్యంలో బూజునూరు ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రంలోని విద్యార్థిని విద్యార్థులకు (స్వెటర్లు) చలి కోట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర సొసైటీ ప్రధాన కార్యదర్శి పోలే క్రాంతి కుమార్, దళిత రత్న సరిగొమ్ముల మనోహర్, సరిగొమ్ముల శ్రీనివాస్, సరిగొమ్ముల సూర్య ప్రకాష్, సరిగొమ్ముల దయాకర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్, ఉపాధ్యాయురాలు నికిత, మౌనిక, అంగన్వాడి టీచర్ రజిత సిబ్బంది పాల్గొన్నారు.

## మువ్వన్నెలు మురవంగా...

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మామిడి మమత తొలిసారిగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.జెండా ఆవిష్కరణ అనంతరం సర్పంచ్ మమత మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను వినియోగించుకుంటూనే, బాధ్యతలను విస్మరించకూడదు అని పేర్కొన్నారు.గ్రామాభివృద్ధి కోసం వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు మరియు యువత అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. రాబోయే ఐదేళ్లలో మన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని వారు పేర్కొన్నారు.అనంతరం జడ్పిహెచ్ఎస్‌లో చదువుకున్న విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించారు.గెలుపొందిన విద్యార్థులకు సర్పంచ్ మమత తన సొంత ఖర్చులతో బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇండియన్ ఫార్మసీ ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన మెడికల్ నిపుణులకు సత్కారం

**సూర్య కరీంనగర్**



77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇండియన్ ఫార్మసీ ఆధ్వర్యంలో 40 సంవత్సరాలకు పైగా వైద్య అనుభవం కలిగిన మెడికల్ నిపుణులకు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కే. సలీం, ఉమర్ అలీ,శంకరయ్య, రాజమౌళి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సత్కార కార్యక్రమంలో పాల్గొన్న అనుభవజ్ఞులకు మోమెంటో, డైరీ, గిఫ్ట్, పెన్ను, శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమాన్ని కటకం నారాయణ, బుడిగ రాము, జిల్లాల కృష్ణ, నునుగొండ కృష్ణ, బెజవాడ ప్రవీణ్ సమన్వయంతో నిర్వహించారు.

## టీఎన్జీవోల ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**




కరీంనగర్‌లోని టీఎన్జీవోల భవన్లో తెలంగాణ ఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రాష్ట్రస్థాయిలో విశిష్ట అవార్డు పొందిన గౌరవ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఐఏఎస్‌ని పూలగుచ్ఛం, శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఆమె సేవలు కరీంనగర్ జిల్లాకు గర్వకారణమని టీఎన్జీవోల నాయకులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల నాయకులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం-లౌకికత పరిరక్షణకు ప్రజాస్వామ్యవాదులు ఏకం కావాలి

**- సిపిఐ సీనియర్ నేత చాడ వెంకటరెడ్డి**

**సూర్య కరీంనగర్**



కరీంనగర్‌లోని సిపిఐ జిల్లా కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం లౌకికత, ప్రజాస్వామ్యానికి పునాది అని తెలిపారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకిక వ్యవస్థ పరిరక్షణ కోసం ప్రజాస్వామ్యవాదులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. పౌరులందరికీ విద్య, వైద్యం, ఉపాధి వంటి మౌలిక వసతులు అందించడంపై పాలకులు దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యాంగ విలువలను కాపాడుకుందాం...

**- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు**

**సూర్య, తిమ్మాపూర్**



ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలు కాపాడేందుకు ప్రజలంతా కలిసికట్టుగా కృషి చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గణతంత్ర రాజ్యానికి మన రాజ్యాంగమే పునాది అని, ఇందులో పొందుపరిచిన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి అంశాలు మన దేశానికి ప్రాణవాయువులాంటివని పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాతలు అందించిన విలువను పాటించాల్సిన అవసరం ప్రతిపౌరునిపై ఉందన్నారు. అప్పుడు ప్రజల్లో జాతీయ భావం పెంపొందుతుందని, తద్వారా దేశ సమగ్రత మరింత పటిష్టవంతమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బైక్ ఢీ - ఆటో బోల్తా...

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంపు వద్ద వరంగల్ - కరీంనగర్ రాష్ట్ర రహదారిపై వేగంగా వస్తున్న మోటార్ సైకిల్ ఎదురుగా వస్తున్న ఆటోను సోమవారం ఢీ కొనడంతో ఆటో బోల్తా పడి అందులో ప్రయాణిస్తున్న నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి.

## డిసిసి కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

సూర్య కరీంనగర్



కరీంనగర్ డిసిసి కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచన విధానంతో రూపుదిద్దుకున్న భారత రాజ్యాంగమే దేశాన్ని గొప్ప ప్రజాస్వామ్యంగా నిలిపిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు, రాజ్యాంగ నిర్మాతల త్యాగాల ఫలితంగానే నేడు భారతదేశం ప్రపంచంలో ఆదర్శ ప్రజాస్వామ్య దేశంగా నిలిచిందని పేర్కొన్నారు.77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

సూర్య కరీంనగర్



కరీంనగర్ జిల్లా కట్టారంపూర్‌లోని కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.వేడుకల్లో చిన్నారులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, ప్రసంగాలతో అలరించగా, ప్రీ-ప్రైమరీ విద్యార్థుల ఆకర్షణీయమైన వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్, ప్రిన్సిపాల్ గున్నాల అర్చన, వైస్ ప్రిన్సిపాల్ పెద్ది సందీప్ దేశభక్తి, క్రమశిక్షణ, నైతిక విలువల ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

సూర్య కరీంనగర్



కరీంనగర్‌లోని అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ నాయకుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శమని,డా.బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం దేశాభివృద్ధికి దిశా నిర్దేశం చేస్తోందని తెలిపారు. ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలకు లోబడి బాధ్యతలు నిర్వర్తించాలని సూచించారు.వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పలు పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బియ్యం అందజేత

సూర్య తిమ్మాపూర్



మహాత్మనగర్ గాంధీ యూత్ ఆధ్వర్యంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కీ.శే. నేదునూరి సాంబాయ్య కుటుంబ సభ్యులకు బియ్యం అందచేయటం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మహాత్మనగర్ గాంధీ యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న వైద్యుల

సూర్య కరీంనగర్



77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని, కరీంనగర్ కార్పొరేషన్ అర్బన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 26వ డివిజన్, వివిధ డివిజన్లలో నిర్వహించిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## పారమిత విద్యాసంస్థలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

సూర్య కరీంనగర్



స్థానిక నగరంలోని పారమిత విద్యాసంస్థలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా వివిధ పారమిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా విద్యార్థులు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, కవాతులు, విద్యార్థులచే వేయబడిన పిరమిడ్లు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా.ఇ.ప్రసాదరావు సందర్భంగా విద్యార్థులకు, తల్లితండ్రులకు, ఉపాధ్యాయులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, వినోద్ రావు, రాకేశ్ రావు, అనూకర్ రావు, వి.యు.యం.ప్రసాద్, హనుమంత రావు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

సూర్య కరీంనగర్



చింతకుంట లోని బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణ రావు జాతీయ జెండా ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించారు. మరో వైపు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంలో నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ జాతీయ జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. భారత్ మాతాకి జై... బోలో స్వాతంత్ర భారత్ కి జై నినాదాలు చేశారు. స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న మహనీయులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, బి.ఆర్.ఎస్ నేతలు పాల్గొన్నారు.

## కోట విద్యాసంస్థల్లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

సూర్య కరీంనగర్



కరీంనగర్‌లోని కోట పబ్లిక్ స్కూల్, కోట ఇన్‌స్టిట్యూట్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి.అంజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ విలువలు, క్రమశిక్షణ, దేశభక్తి విద్యార్థుల విజయానికి పునాదిగా నిలుస్తాయని తెలిపారు. విద్యతోనే వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు.వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

సూర్య కరీంనగర్



77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, సెక్రటరీ సరితతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ప్రారంభమైంది.అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు, స్థానికులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## సుడా కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

సూర్య కరీంనగర్



77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సుడా కార్యాలయంలో ఏర్పాటుచేసిన గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేసినారు.సుడా వైస్ చైర్మన్ మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ వందనం సమర్పించినారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా 77వ రిపబ్లిక్ డే వేడుకలు

సూర్య కరీంనగర్



77వ రిపబ్లిక్ దినోత్సవంను పురస్కరించుకొని జ్యోతినగర్‌లో వివేకానంద విగ్రహం వద్ద 50వ డివిజన్ మాజీ కార్పొరేటర్ రాపర్తి విజయ జాతీయ పతాకావిష్కరణ చేయడం జరిగినది.అనంతరం మాజీ కార్పొరేటర్ రాపర్తి విజయ మాట్లాడుతూ రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ పట్టణ ప్రజలకు, స్థానిక 50వ డివిజన్ ప్రజలకు మరియు ప్రజా ప్రతినిధుల అందరికీ రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలుపుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్క పౌరుడు గౌరవించి ఆచరించాలని తెలపడం జరిగినది.ఈ రిపబ్లిక్ డే వేడుకలలో 50వ డివిజన్ మాజీ కార్పొరేటర్ రాపర్తి విజయ, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, రాపర్తి ప్రసాద్, పవన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వెలిచాల ప్రజా కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

సూర్య కరీంనగర్



కొత్తపల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయంలో సోమవారం భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజ కవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.రాజేందర్ రావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం అందించిందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

సూర్య కరీంనగర్



డా.బి.ఆర్. అంబేద్కర్ బస్ స్టేషన్, కరీంనగర్ ఆవరణలో భారత 77వ గణతంత్ర దినోత్సవమును పురస్కరించుకొని డిప్యూటీ రీజనల్ మేనేజర్ (మెకానికల్), కరీంనగర్ పి. మల్లేశం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమములో అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్, కరీంనగర్ బస్ స్టేషన్ ఎల్.మల్లేశం,పర్సనల్ ఆఫీసర్ జి.సత్యనారాయణ, రీజనల్ మేనేజర్ కార్యాలయ సూపర్వైజర్లు బి.సత్తయ్య,ఎన్.శ్రీనివాస్, స్రవంతి, జ్యోత్స్న, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యాలయ సూపర్వైజర్లు సత్యనారాయణ, శ్రీధర్, సెక్యూరిటీ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పార్లమెంట్ కార్యాలయం వద్ద జాతీయ పతాక ఆవిష్కరణ

సూర్య కరీంనగర్



కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయం వద్ద బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిందని, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

## - జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, పుర ప్రముఖులకు కలెక్టర్ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు బహూకరించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి.

### - ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు

రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. బాలబాలికలు అందరూ ఏకరూప దుస్తులు ధరించి తమ అభినయంతో అలరింపజేశారు. జాతీయ సమైక్యతా భావం పెంపొందేలా దేశభక్తి గేయాలు ఆలపిస్తూ నృత్య ప్రదర్శనలతో అందరి దృష్టిని ఆకర్షించారు.



ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. దివ్యాంగులకు సహాయ ఉపకారణాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ వేడుకల్లో అధికారులు, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకుముందు క్యాంపు ఆఫీసులో, కరీంనగర్ క్లబ్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు.

### - కలెక్టరేట్లో..

కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆర్డీవో మహేశ్వర్, ఏవో సుధాకర్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కాళీ చరణ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, ఉద్యోగ సంఘాల నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.




### 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా

# అంగన్వాడీ కేంద్రాలకు పిల్లల ఆటవస్తువుల పంపిణీ

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్‌లోని అంగన్వాడీ కేంద్రాలకు 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సూర్య దినపత్రిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో ఇన్‌చార్జి బోనాల వెంకటేష్ పిల్లల ఆటవస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. పిల్లల అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అంగన్వాడీ టీచర్లు పేర్కొంటూ, వెంకటేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పద్మ, అంబికతో పాటు వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, చిన్నారులు పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని సేవాభావంతో జరుపుకోవడం అభినందనీయమని పలువురు అభిప్రాయపడ్డారు.





# పేదవారి ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇల్లు

## - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**

పేదవారి ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇల్లు అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వేములవాడ పట్టణంలోని శత్రజ్ పల్లిలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అంబేద్కర్ సంఘంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం ధ్యేయంగా ముందుకు పోతుందని అన్నారు. ఇప్పటికే నిర్మాణలు శరవేగంగా జరుగుతున్నాయి తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకున్న వారు సంతోషంగా తాము పదిలంగా అల్లుకున్న ఇందిరమ్మ ఇల్లు అనీ ఆనందంతో అంటున్నారని విప్ పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, ఆనాడు చేసినట్లుగా నేడూ గృహ ప్రవేశ సమయంలో నూతన వస్త్రాలు పెట్టడం జరిగిందని గుర్తు చేశారు. వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేములవాడలో వందల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని



వివరించారు. వేములవాడ పట్టణాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా, టెంపుల్ సిటీగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు.

**77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన వేడుకలలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పోలీస్, కమిషనర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం చేతులమీదుగ ప్రశంసా పత్రాలు అందుకుంటున్న అధికారులు...**



# కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో దేశ భక్తి స్ఫూర్తి వెల్లివిరిసింది. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం కమిషనరేట్ కేంద్రంలోని క్వార్టర్స్ గార్డ్స్, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. కమిషనరేట్



పరిపాలన కార్యాలయం (CPO) వద్ద అడిషనల్ డిసిపి (అడ్మిన్) వెంకటరమణ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, ప్రజలకు మెరుగైన సేవలందించడంలో పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి అధికారి, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో కమిషనరేట్‌కు చెందిన పలువురు పోలీసు ఉన్నతాధికారులు, మినిస్టీరియల్ విభాగం అధికారులు, సిబ్బంది, ఇతర పోలీస్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. అందరూ ఒకరికొకరు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



# చట్టబద్ధంగా, నిబద్ధతతో, ధైర్యంగా, క్రమశిక్షణతో సమర్థవంతంగా పోలీసు విధులు నిర్వహించండి

## - విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులకు ప్రశంసా పత్రాలు

## - రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్

**సూర్య-గోదావరిఖని:**
పోలీసు శాఖలో పని చేస్తున్న ప్రతి ఒక్కరూ చట్టబద్ధంగా, నిబద్ధతతో, ధైర్యంగా, క్రమశిక్షణతో సమర్థవంతంగా ప్రజలకు పోలీసు సేవలు చట్టానికి లోబడి అందించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. ఈ మేరకు సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయం ఆవరణలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సీపీ



ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా దేశ పౌరులకు సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వంటి మౌలిక విలువలు లభించాయని గుర్తు చేశారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ పోలీస్ శాఖ యొక్క ప్రధాన బాధ్యత అని, చట్టాలను గౌరవిస్తూ, సామాజిక బాధ్యతతో పోలీసులు విధులు నిర్వహించాలని సూచించారు. భారత రాజ్యాంగం అందించిన స్ఫూర్తితో భారతదేశం స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలతో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, ప్రజలు ప్రశాంతమైన జీవితాన్ని గడుపుతున్నారని చెప్పుకొచ్చారు. ప్రతి భారతీయుడి హృదయంలో గణతంత్ర దినోత్సవాన్ని ప్రత్యేకమైన రోజుగా భావించాలని, ఎందరో త్యాగధనుల త్యాగఫలితమే గణతంత్ర దినోత్సవమని గుర్తు చేశారు. పోలీసు విధి



నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి సీపీ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, ఏసీపీ (స్పెషల్ బ్రాంచ్) నాగేంద్రగౌడ్, ట్రాఫిక్ ఏసీపీ సిహెచ్.శ్రీనివాస్ తో పాటు కమిషనరేట్ పరిధిలోని పోలీసు అధికారులు, సీపీఓ సిబ్బంది, సీఏఆర్ హెడ్?క్వార్టర్స్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా బుర్ర ఫ్యామిలీ పార్టీ

**సూర్య కరీంనగర్**
ఆనంద ఉత్సాహాలతో బుర్ర రాజవ్వ గౌడ్ 90వ పుట్టినరోజు వేడుకలు నల్గొండలోని రిసార్ట్లో ఘనంగా నిర్వహించారు. ఆదివారం అలుగునూర్ కు చెందిన 60 మంది కలుసుకొని బుర్ర ఫ్యామిలీ పార్టీ పేరుతో వేడుకలు జరిపారు. మొత్తం ఐదు తరాలు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఆటపాటలతో సందడిగా గడిపారు. ఈ కార్యక్రమంలో బుర్ర అంజయ్య గౌడ్, బుర్ర కనకయ్యగౌడ్, బుర్ర రామచంద్రమ్ గౌడ్, బుర్ర చంద్రం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# క్రికెట్ విజేత అల్గునూర్

**సూర్య కరీంనగర్**
ఒగులాపూర్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా అల్గునూర్ నిలిచింది. సోమవారం ఫైనల్ మ్యాచ్ లో ఇందుర్తి, అల్గునూర్ జట్లు తలపడగా.. టాస్ గెలిచిన ఇందుర్తి బ్యాటింగ్ ఎంచుకుంది. 15 ఓవర్లలో 85 పరుగులు చేయగా.. 11 ఓవర్లలో చేధించి అల్గునూర్ విజయం సాధించింది. ఈ టోర్నిలో 40 జట్లు పాల్గొన్నాయని ఆర్గనైజర్లు అనిల్, నవీన్, రాధాకిషన్, హరీష్, పవన్ తెలిపారు. విజేత అల్గునూర్ జట్టుకు స్పాన్సర్లు గడ్డం రమాదేవి శ్రీనివాస్ రెడ్డి, గడ్డం స్వామి రెడ్డి మౌనిక రెడ్డి రూ. 30వేల నగదు బహుమతి, ట్రోఫీ అందజేశారు. రన్నర్ ఇందుర్తి జట్టుకు రూ. 15వేల నగదు బహుమతి, ట్రోఫీ అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, క్రీడాకారులు, ఎంపయిర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎందరో త్యాగధనుల ఫలితం మే గణతంత్ర దినోత్సవం.

## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.

**సూర్య జగిత్యాల**
77 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ  అశోక్ కుమార్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా  జిల్లా ప్రజలకు, కార్యాలయ అధికారులకు సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా  ఎస్పీ మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల ఫలితం మే గణతంత్ర దినోత్సవం అని వారిని ఎప్పుడూ మనం స్మరిస్తూ ఉండాలని వారి త్యాగఫలం ద్వారా మనం ఈరోజు ఎంతో స్వేచ్ఛగా స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపారు.గణతంత్ర దినోత్సవ సందర్భంగా పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ లో పోలీస్ శాఖచే ఏర్పాటు చేయబడిన స్టాల్, డాగ్ స్క్వాడ్ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ యొక్క స్టాల్ లో  పోలీస్ వ్యవస్థ పనితీరు, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఉపయోగించే అధునాతన సాధనాలు, పోలీస్ శాఖ అవలంబిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం, సైబర్ క్రైమ్, షీ టీమ్స్, ఫ్రింగర్ ప్రింట్, కమ్యూనికేషన్, బాబ్ డిస్పోసల్ టీమ్, ఆయుధాల గ్యాలరీ, డాగ్ స్క్వాడ్ , మొదలగు వాటి పై సవివరంగా తెలియజేసేందుకు ఏర్పాటుచేసిన స్టాల్స్ ల ప్రదర్శన అందరిని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటరమణ , ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్ ,కిరణ్ కుమార్,సుధాకర్, ఆర్ ఎస్ ఐ లు శ్రీధర్, కరుణాకర్, హెడ్ క్వార్టర్ సిబ్బంది,  తదితరులు పాల్గొన్నారు.




# ఆదరగొట్టారు.. కప్ గెలిచారు

## - మామిడిపల్లిలో హోరహోరీగా జరిగిన క్రీడా పోటీలు

## - విజేతలకు బహుమతులు అందజేసిన సర్పంచ్, పాలకవర్గం

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్? పోటీలు ఉత్కంఠభరితంగా సాగాయి. గ్రామ యువత పెద్ద ఎత్తున తరలివచ్చి క్రీడా జట్లుగా పాల్గొనడ ంతో పాఠశాల క్రీడా ప్రాంగణం  కేరింతలతో మార్మోగింది. ప్రతి మ్యాచ్లో యువకులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. కబడ్డీ ఫైనల్లో 7 టైగర్స్-- రజక యూత్ జట్లు తలపడ్డాయి. నువ్వా.. నేనా అన్నట్టుగా సాగిన ఈ పోటీలో చివరి వరకూ ఉత్కంఠ నెలకొనగా, ప్రేక్షకుల కరతాళధ్వనుల మధ్య 7 టైగర్స్ జట్టు విజేతగా నిలిచింది. రజక యూత్ రన్నరప్గా నిలిచి ప్రశంసలు అందుకుంది. అదే విధంగా వాలీబాల్ పోటీల్లో రాజన్న యూత్ ప్రథమ స్థానం సాధించగా, వాలీ బ్రదర్స్ ద్వితీయ స్థానంలో నిలిచారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేతలకు సర్పంచ్? పన్నాల లక్ష్మారెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. క్రీడల్లో ఓటమిని తొలి మెట్టుగా భావించి ముందుకు సాగాలని యువ కులకు సూచించారు. గ్రామంలో క్రీడల అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. పోటీలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు కొడిమ్యాల శ్రీనివాస్, ఉపసర్పంచ్ కాసర్ల పవిత్ర, వార్డు సభ్యులు బీరయ్య, మహిపాల్, రవీందర్, రజిత, శంకర్, స్వరూప, సంజీవ్, గీత, నర్సింగం, మార్కెట్ డైరెక్టర్ మల్లారెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, యువకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న మాజీ కౌన్సిలర్ మహేశు ని సంధ్య మల్లేశం

**చొప్పదండి**
ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణానికి చెందిన బి ఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ మహేశుని  సంధ్య మల్లేశం కాంగ్రెస్ పార్టీలో చేరగా స్థానిక శాసనసభ్యులు  మేడిపల్లి సత్యం  వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పద్మశాలీలకు అండగా పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయరమణారావు

## - చేనేత సంఘం కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 10 లక్షల నిధులు మంజూరు

## - ఎమ్మెల్యే విజ్జన్న చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య - సుల్తానాబాద్**
పద్మశాలీలకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అండగా ఉన్నారని పెద్దపల్లి పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మేరుగు యాదగిరి



అన్నారు. పట్టణంలోని గాంధీ నగర్ లో గల శ్రీనివాస చేనేత సహకార సంఘం కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 10 లక్షలు నిధులు మంజూరు చేసిన సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజ్జన్న చిత్రపటానికి గాంధీనగర్ పద్మశాలీలు కుల బాంధవులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ గత 10 ఏళ్లుగా పాలకులు పద్మశాలి కులస్తుల ఓట్లు వేయించుకోవడమే తప్ప కులస్తులకు సంక్షేమానికి చేసిందేమీ లేదని అన్నారు. పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పెద్దపల్లి ఎమ్మెల్యే విజ్జన్న ను అడగగానే సంఘం కాంపౌండ్ వాల్ కు నిధులు మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. చేనేత సంఘం పాత బకాయిలు పూర్తిగా మాఫీ చేయించి, సంఘాన్ని తెరిపించి గాంధీ నగర్ లోని పద్మశాలు, కార్మికులందరికీ ఉపాధి అవకాశాలు కల్పించడం హర్షించదగ్గ విషయం అన్నారు. పద్మశాలి కులస్తులు పెద్దపెల్లి ఎమ్మెల్యే విజ్జన్నకు రుణపడి ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు దాసరి శంకరయ్య, చిలగాని లక్ష్మణ్, సామల రాజేంద్రప్రసాద్, గాదాసు రవి, ఆడెపు శ్రీనివాస్, దూడం శంకరయ్య, గోలి శ్రీనివాస్, కామని మొండయ్య, బొద్దుల చక్రపాణి, తుమ్మ రాజేశం, ఎనగంటి రమేష్, బుల్లి చంద్రమౌళి, కామని అజయ్, కామని విజయ్, కోమాకుల రమేష్ , కురుమ ధీరజ్, దాసరి శాంతమ్మ, బండి శారద, భారతి, పద్మ, గాంధీనగర్ పద్మశాలి కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికులకు దుస్తులు పంపిణీ

**సూర్య - సుల్తానాబాద్**
భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ మార్కెట్ యార్డులో పనిచేయుచున్న హమాలీ కార్మికులకు



చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం నూతనంగా నియామకమైన హమాలీ, ఆడ కూలీలకు మార్కెట్ లైసెన్స్ మంజూరు చేసి లైసెన్స్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక శ్రేణి కార్యదర్శి నార మనోహర్, మార్కెట్ వైస్ చైర్మన్ ఉస్తేం గణేష్, డైరెక్టర్లు పల్లా వాసు, లక్ష్మీనారాయణ, అమీనొద్దెన్, కందునూరి పోశాలు, బక్కయ్య, రాజేందర్, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన గణతంత్ర వేడుకలు

## - రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలో సోమవారం గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ పాఠశాలలు, కుల సంఘాలు జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించి గీతాలాపన చేశారు.

**- మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ**

భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా పురపాలక సంఘ కార్యాలయములో కమిషనర్ జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిల్ సభ్యులు, పట్టణ ప్రముఖులు, మునిసిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

**- బీజేపీ పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ**

వేములవాడ పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రతాప రామకృష్ణ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ



అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్, బిల్లా కృష్ణ, సంటి మహేష్, సంటి అంజిబాబు, వాస మల్లేశం, యాదవ్ గులేబషా, రాధిక, సగ్గు రాహుల్, నామాల శేఖర్, వెంకటస్వామి, సత్యం, పిన్నింటి హనుమాన్లు, వావిలాల నరసయ్య, చిక్కుడు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

**- ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో..**

వేములవాడ పట్టణంలోని టీయూడబ్ల్యూజే హెచ్ 143 ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రిపబ్లిక్ డేను పురస్కరించుకుని టీయూడబ్ల్యూజే హెచ్ 143 ప్రెస్ క్లబ్ సభ్యులు మొహమ్మద్ రఫీ మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రఫీ, వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక నరసయ్య మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు ఆంగ్లేయులతో కొట్లాడి ప్రాణాలను అర్పించి స్వాతంత్రాన్ని తీసుకువచ్చారని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం అనంతరం డాక్టర్ బీ.ఆర్. అంబెద్కర్ సారథ్యంలో రాజ్యాంగం రూపకల్పన చేశారని తెలిపారు. రాజ్యాంగం అమలైన రోజు సందర్భంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. మహనీయులు డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగం రచించి తమ హక్కుల సాధన కోసం పోరాటం చేసే ఆయుధాన్ని భారత పౌరులకు ఇచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టెంజు ప్రధాన కార్యదర్శి అజీమ్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ, శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జితేందర్ రావు, సీనియర్ జర్నలిస్టు సయ్యద్ రసూల్, నేరెళ్ల కమలాకర్, షేక్ రియాజ్, విష్ణు, గంగాధర్, దెబ్బేటి ప్రవీణ్, షబ్బీర్, వేణు, జబ్బర్, పంపరి నాగరాజు,,ప్రసాద్ ఆసిమ్, ఫహద్,సాయి,కమటాల విజయ్, జునైద్ శ్రీధర్, నయిమొద్దీన్ ఇమ్రాన్, వేణు, సంతోష్ పాల్గొన్నారు.

## వాడవాడలా ఎగిరిన మువ్వన్నెల జెండా

### - ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య - సుల్తానాబాద్:**



భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెలాడింది. సుల్తానాబాద్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో సిఐ సుబ్బారెడ్డి, మున్సిఫ్ కోర్టులో జడ్జి దుర్గం గణేష్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బషీరొద్దీన్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ దివ్యదర్శన్ రావు, మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ రమేష్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో కార్యాలయంలో ప్రత్యేక అధికారి , నెహ్రూ విగ్రహం వద్ద సీనియర్ జర్నలిస్ట్ సామల హరికృష్ణ, గాంధీ విగ్రహం వద్ద రిటైర్డ్ టీచర్ దూడం భూమయ్య లతో పాటు పట్టణంలోని వివిధ వార్డులలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత రాజ్యాంగం కోట్లాది భారతీయుల స్వేచ్ఛా గళం అని, ఎందరో మహనీయుల త్యాగఫలం రాజ్యాంగం మనకు ఇచ్చిన వరం అని అన్నారు. పలు పాఠశాలల్లో దేశభక్తిని చాటి చెప్పేలా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. అలాగే మండలం లోని వివిధ గ్రామాలలో వాడవాడలా జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా జరుపుకున్నారు.

## బేగంపేట గ్రామంలోని నర్సరీని తరలిస్తాం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న నర్సరీని స్థానిక వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు నర్సరీ కారణంగా తరగతి గదుల్లోకి పాములు తేళ్లు విష పురుగులు వస్తున్నాయని పలుమార్లు విద్యార్థులకు తృటిలో ప్రమాదం తప్పిందని వాపోయారు. నర్సరీని మరోచోటికి తరలించాలని ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఆదేశించారని ఉపాధ్యాయులు గుర్తు చేశారు. నర్సరీని మరోచోటికి త్వరితగతిన మరోచోటికి తరలిస్తామని వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు గర్రెపల్లి ప్రశాంత్ సుద్దాల కిరణ్ అంకతి కుమార్ చొప్పరి సంజీవ్ నేదురు సురేష్ మాతంగి సంజీవ రాణి కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కందుకూరు శ్యామ్ దాసరి శివ లు పాల్గొన్నారు.



## గంగాధరలో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

**సూర్య గంగాధర**

గంగాధర మండలంలోని పాలు ప్రభుత్వ కార్యాలయాలలో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో కళాశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గంగాధర మండల తాసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అంబటి రజిత, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో దమ్మని రాము, సబ్ రిజిస్టర్ కార్యాలయంలో, స్థానిక పోలీస్ స్టేషన్లో, ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో ప్రైవేట్ పాఠశాలలు కళాశాలలో ఆ యాజమాన్యాలు జెండా ఎగర వేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు కళాశాల విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ వేడుకలను వాటి యొక్క ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు ఉదయమే జాతీయ నాయకుల వేశాధారణలో విద్యార్థులు చక్కగా ముస్తాబయి పాఠశాలకు వచ్చి ప్రత్యేక ఆకర్షణ గా నిలిచారు. జండా వందన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల యాజమాన్యాలు ప్రధాన ఉపాధ్యాయులు అధ్యాపక బృందం అభ్యర్థి విద్యార్థులు పాల్గొన్నారు

## రొంపికుంటలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని రొంపికుంట గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కోసం సోమవారం ఆ గ్రామ సర్పంచ్ గుమ్మడి శ్రీనివాస్, ఉప సర్పంచ్ ముత్యం శ్యామ్ సుందర్ లు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ ముందు ఏర్పాటు చేసే అంబేద్కర్ విగ్రహం కోసం పొడవు ఐదున్నర పీట్లు, వెడల్పు ఐదు పీట్ల చొప్పున స్థలం కేటాయిస్తూ గ్రామ పంచాయతీ పాలక వర్గం తీర్మానం చేసి స్థలం కేటాయించింది. ఆ స్థలంలో నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో వార్డు సభ్యులు జంగిలి రాజు, ఎండి సుల్తాన్, బూత గద్దల పూజిత, కొయ్యడ కుమార్, పులిపాక మండయ్య, బాద్రపు మంజుల, కుందారపు కవిత, కొండి అనిల్, మీరాల రాజ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పోరాట యోదుల త్యాగ ఫలితమే మనకు స్వేచ్ఛ

**సూర్య ఎండపల్లి**



ప్రజాస్వామ్య విలువలు కాపాడడంలో పాత్రికేయులు భాగస్వాములు కావాలి,అని ఎండపల్లి ప్రెస్ క్లబ్ ఐజేయు అధ్యక్షులు నల్లాల కుమార్ అన్నారు. మండలంలో సోమవారం 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎండపల్లి ప్రెస్ క్లబ్ ఐజేయు అధ్యక్షుడు నల్లాల కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు,అనంతరం వారు మాట్లాడుతూ,ఆనాటి పోరాట యోధుల త్యాగ ఫలితంతో మనం స్వేచ్చను అనుభవిస్తున్నామని అన్నారు. నేటి తరానికి వారి త్యాగాలను వివరించాలన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో పాత్రికేయులు భాగస్వామ్యులు కావాలని వారు కోరారు. అనంతరం అధ్యక్షులు నల్లాల కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి పాత్రికేయులు బాలసాని శ్రావణ్ కుమార్ ,నాగ సముద్రాల శ్రీనివాస్ ,బొడ్డు రాజేశం,తొడేటి మల్లేశం,గుండ గంగయ్య,చిలుక సతీష్,బెత్తపు లక్ష్మీరాజం, ఉప్పు రమేష్ ,మహ్మద్ రియాజ్ హాజరయ్యారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు...

### - వేడుకలను నిర్వహించిన ముస్తాబాద్ డబ్ల్యూజేఐ ప్రెస్ క్లబ్ సభ్యులు

**సూర్య, ముస్తాబాద్**



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల డబ్ల్యూ జే ఐ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాజేష్ జెండా ఆవిష్కరించాడు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు దేవేందర్, సంతోష్, దినేష్, రమేష్,బాలకిషన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చెక్కు అందజేత

**సూర్య మల్లాపూర్**



విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులకు విద్యుత్ అధికారులు సోమవారం ఎక్స్ గ్రెసియా చెక్కును అందజేశారు. మండలంలోని గొర్రెపల్లి గ్రామానికి చెందిన మాదం నాగరాజు విద్యుత్ ప్రమాదంలో మృతి చెందగా ఏడి సబ్ ఇంజనీర్ సూర్య భగవన్, ఏఈ సబ్ ఇంజనీర్ మహ్మద్ అలీ లు మృతుడి కుటుంబానికి రూ.5లక్షల పరిహారపు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్ స్పెక్టర్ అందె ప్రకాష్, సర్పంచ్ ఎలేటి వెంకట్ రెడ్డి, నాయకులు నల్ల రవీందర్ రెడ్డి, బోయిని శేఖర్, సందీప్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంతో పాటు 17 గ్రామాల్లో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఆయా గ్రామం పంచాయతీ సర్పంచ్లు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్సై వేముల లక్ష్మణ్, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ముక్తార్ పాషా, మండల పరిషత్ కార్యాలయంలో ఇన్చార్జి ఎంపీడీవో శ్రీలేఖ, పల్లె దావకానాలు మండల వైద్యాధికారి, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ,త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. పాఠశాలలలో విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. మిఠాయిలు పంచి పెట్టారు. గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు

# ఆర్జీ-3 , ఏ.పి.ఏ.ఏరియాలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ 04 :**
77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సింగరేణి సంస్థ రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల ఆధ్వర్యంలో జీఎం. కార్యాలయ ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలందరికీ, స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం అందిస్తూ రూపొందించిన భారత రాజ్యాంగానికి 77 సంవత్సరాలు గడిచాయని, అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. తదుపరి స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన ప్రధాన వేడుకల్లో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తదుపరి నిర్వహించిన కవాతు ప్రదర్శనలో భాగంగా ఏరియా సెక్యూరిటీ సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరించారు. సింగరేణి సంస్థ యాజమాన్యం ఉద్యోగుల కోసం ఎన్నో సంక్షేమ




కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ప్రతి ఉద్యోగి భద్రత తో వారి వారి స్థాయిలో బాధ్యతతో కూడిన విధులు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న పరిస్థితులకు అనుగుణంగా పని చేస్తేనే సంస్థ మనుగడ సాధ్యమవుతుందని అన్నారు. ఉద్యోగుల కుటుంబ సభ్యుల కోసమే కాకుండా పరిసర ప్రాంతాల ప్రజల కోసం ఎన్నో సామాజిక, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా, సంస్థ సామాజిక బాధ్యత కింద కోట్లాది రూపాయలు వెచ్చించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులను సన్మానించారు. వేడుకల్లో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. గత సంవత్సరం విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. కోల్ ఇండియా స్థాయిలో వివిధ విభాగాల్లో గెలుపొందిన వారిని సన్మానించారు. సెక్యూరిటీ సిబ్బందికి నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ వేడుకల్లో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఎస్వోటు జియంలు యం. రామ్మోహన్, బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, సివిల్ డిజిఎం రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్, వివిధ గనుల, విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు, సేవా సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..

**- పలుచోట్ల జాతీయ జెండాను ఆవిష్కరించిన..**

**ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



దేశవ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. ఇందులో భాగంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి, జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఉదయం ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మొదటగా జెండాను ఎగురవేసిన ఆయన, మున్సిపల్ కార్యాలయంలో, ప్రభుత్వ ఆసుపత్రి,పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్,కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, రిక్రియేషన్ క్లబ్, జెండా చౌరస్తా, తిలక్ నగర్, పెద్ద మసీదు వద్ద, రాంపల్లి డబల్ బెడ్ రూమ్ సముదాయంలో జరిగిన వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని పిలుపునిచ్చారు. మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## సెస్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...

**- జాతీయ జెండాను ఆవిష్కరించిన సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి...**

**సూర్య, ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని సెస్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి వందన స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కులు, బాధ్యతలను గుర్తుచేసుకుంటూ, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే సెస్ సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యుత్ సరఫరాలో నిరంతరత, భద్రత, వినియోగదారుల సంతృప్తి కోసం సిబ్బంది అందరూ అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ వేడుకల్లో ఏఈ విష్ణు తేజ, గ్రామపంచాయతీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి ఉప సర్పంచ్ తాళ్ళ విజయ్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,సెస్ సిబ్బంది తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశభక్తి నినాదాలతో కార్యాలయం మార్మోగింది.





## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య ఎండపల్లి**

మండలంలో 77 వ, గణతంత్ర దినోత్సవ వేడుకలను,అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఘనంగా నిర్వహించారు.స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎ.అనిల్ కుమార్, జాతీయ జెండాను ఆవిష్కరించారు,ఈ కార్యక్రమంలో ఆర్ ఐ.అన్వేష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు,అలాగే మండల ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ కృపాకర్,అంబారిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్? లవ కుమార్,రాజారాంపల్లి వివేకానంద కూడలి వద్ద ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ లో వెల్గటూర్ ఎస్సై ఉదయ్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంఘ రమేష్,ఆదర్శ యూత్ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,అలాగే ఎండపల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో మండల విద్యాధికారి ప్రధానోపాధ్యాయులు సముద్రాల హరికృష్ణ,వారి వారి కార్యాలయాల్లో,అలాగే మండల వ్యాప్తంగా,ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు,పలు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండానుఆవిష్కరించారు ,అలాగే గుల్లకోట గౌడ సంక్షేమ సంఘ భవనం వద్ద గౌడ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు గొల్లపెల్లి సత్యం గౌడ్,సభ్యులు గౌడ కుల సంక్షేమ సంఘ సభ్యుల సమక్షంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు,ఈ కార్యక్రమంలో పలు కార్యాలయాల సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

## బి-జోన్ స్థాయి కబడ్డీ టోర్నమెంట్ విజేత మంథని జేఎన్టీయూ

**సూర్య, సెంటినరీ కాలనీ**



మొట్టమొదటి సారి మంథని జేఎన్టీయూ కబడ్డీ క్లబ్ నిర్వహించిన బి జోన్ స్థాయి కబడ్డీ టోర్నమెంట్ ను మంథని జేఎన్టీయూ టీం కైవసం చేసుకుంది. హోరాహోరీగా సాగిన ఫైనల్ మ్యాచ్లో మంథని జేఎన్టీయూ జట్టు వరంగల్ కు చెందిన వాగ్దేవి (అటానమస్) జట్టుపై (35/27) 8 పాయింట్ల తేడాతో నెగ్గింది. విజేతలకు కళాశాల ప్రిన్స్ పాల్ బి.విష్ణువర్ధన్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు కావాల్సిన ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించానని అన్నారు. కానీ ఆడే వారి సంఖ్య తగ్గడమే కొంచం బాధగా ఉందన్నారు. కళాశాల స్థాయిలోనే ఆడుకోవాలని, తర్వాత ఆడాలంటే డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని గుర్తు చేశారు. క్రీడలను తప్పకుండా ప్రోత్సహిస్తానని, తన పరిమితిలో సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఉత్తమ ప్లేయర్ గా బి.రఘుపతి (జెఎన్టీయుఎం), ఉత్తమ రెయిడర్ గా డి.వంశీ (వాగ్దేవి), ఉత్తమ డిఫెండర్లుగా శ్రీనివాస్, ప్రభాస్ (జెఎన్టియుఎం)లు ఎంపికయ్యారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పింగిళి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పిడి సునీల్ కుమార్, రెఫరీలు ముఖేష్ కుమార్, సతీష్, క్లబ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## మండలంలోని ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య కొడిమ్యాల**



మండల వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు,విద్యా సంస్థలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో కిరణ్ కుమార్,పోలీస్ స్టేషన్లో ఎస్సై సందీప్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ స్వరూప,వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ జ్యోతి,అటవీశాఖ కార్యాలయంలో డిఆర్వో ముషీర్,గ్రామ పంచాయతీల్లో సెక్రటరీలు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## శరవేగంగా అభివృద్ధి పనులు

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్- మూలవాగులో పైప్ లైన్ల పనుల పరిశీలన**

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలో రోడ్డు వేడేల్పు పనులు, మూలవాగులో మురికి నీరు కలవకుండా పైపు లైన్లు పనులను పనులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మెయిన్ రోడ్డు అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. 47 కోట్లతో రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నాయనీ, మూలవాగులో గుడి చెరువులో మురికి నీరు కలవకుండా 10 కోట్లతో పనులు చేపడుతున్నామన్నాడు. వేములవాడలో గత ప్రభుత్వం గాలికి వదిలేసిన పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్నారనీ తెలిపారు. కోరుట్ల బస్ స్టాండ్ నుండి చెక్కపల్లి రోడ్డు వరకు రోడ్డు పనులు పూర్తి కావస్తున్నాయనీ, గత 50 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కీలకమైన అభివృద్ధి మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా పట్టణంలోని 28 వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తయ్యాయని అన్నారు. అదనంగా మరిన్ని ప్రాంతాల్లో పనుల కోసం 4 కోట్ల 20 లక్షల రూపాయలు మంజూరు చేశామనీ, ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న పనులను గమనించాలన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలనీ కోరారు.

## ప్రెస్ క్లబ్(జేఏసీ) లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ జె ఎ సి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని అధ్యక్షులు చింతకుంట సాయికుమార్ ప్రధాన కార్యదర్శి సింగిడి శంకరయ్య లు సంయుక్తంగా జెండ ఆవిష్కరణ చేశారు. అనంతరం స్వీట్ లు పంపిణి చేశారు ఈ కార్యక్రమంలో కోశాధికారి కడకుంట్ల జగదీశ్వర్ ఉపాధ్యక్షులు సింగని శ్యామ్ సుందర్, యాచమ నెని కిరణ్ బాబు,సంయుక్త కార్యదర్శి తిరుమల శంకర్ గౌరవ అధ్యక్షులు సయ్యద్ రసూల్ మాజీ అధ్యక్షులు వాసరి రవి,ఏనుగంటి రవి,గంగాధర సురేష్,ఎద్దండి జితేందర్,ఓరుగంటి భీమ్ రాజ్,అందె రంజిత్, ఎండి షాకీర్,ఇమ్మడి విజయ్ కుమార్, తుంపేట్ రాజు,గన్నవరం గంగాధర్ గట్టుపల్లీ నరేష్,మాణిక్యం గంగాధర్, అనుపురం లింబద్రి గంట్యాల ప్రవీణ్ , బాపురపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓదెలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**సూర్య ఓదెల**

ఓదెల మండల వ్యాప్తంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం రోజు ఘనంగా నిర్వహించారు. స్థానిక తాసిల్దార్ , ఎంపీడీవో కార్యాలయం పాఠశాలలు, కళాశాలలో స్థానిక పోలీస్ స్టేషన్, అన్ని గ్రామ పంచాయతీలలో మూడు రంగుల జెండా రెపరెపలాడింది. పాఠశాల విద్యార్థులు మువ్వన్నెల జెండా ధరించి దేశభక్తిని చాటి చెప్పారు. ఎందరో త్యాగదనుల కృషి వలన స్వాతంత్రం సిద్ధించిందని మేధావులు కృషితో రాజ్యాంగం రూపు దిద్దుకుందని రాజ్యాంగానికి లోబడి అందరూ పనిచేయాలని తాసిల్దార్ అన్నారు. జాతీయ గీతాలపన ,మిఠాయిలు పంపకంతో ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ధీరజ్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

## వృద్ధుడు ఆత్మహత్య

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శివాజీ నగర్?లో ఆత్మహత్య సంఘటన చోటుచేసుకుంది. ప్రాథమిక సమాచారం ప్రకారం, బొమ్మిడి నర్సింగం (63) అనే వ్యక్తి మానసిక కలతలు, మధుమేహం, నిద్రలేమి మరియు గుండె సంబంధిత ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు త్రీ టౌన్ సిఐ తిరుమల్ తెలిపారు.

# ఉద్యోగులు సంస్థ పురోభివృద్ధికి కృషి చేయాలి

## - జీఎం బండి వెంకటయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఉద్యోగులు సంస్థ పురోభివృద్ధికి కృషి చేయాలని ఆర్జీ–2 జీఎం బండి వెంకటయ్య అన్నారు. 77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి సంస్థ ఆర్జీ–2 ఏరియాలోని ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియంలో అంగరంగ వైభవంగా జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య జాతీయ పతాకాన్ని ఎగరవేసిన అనంతరం సింగరేణి భద్రతా విభాగం మరియు వివిధ పాఠశాలల వారు సమర్పించిన గౌరవ వందనం స్వీకరించిన పిదప మార్చ్ ఫాస్ట్ ను తిలకించారు. అనంతరం జీఎం బండి వెంకటయ్య మాట్లాడుతూ వేడుకలకు విచ్చేసిన అధికారులకు, యూనియన్ నాయకులకు, ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా మిత్రులకు ఏరియాలోని ప్రజలందరికి గణతంత్ర దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలియజేశారు. ఎందరో మహానుభావుల త్యాగ ఫలితంగా స్వాతంత్ర్యం వచ్చిన పిమ్మట భిన్న సంస్కృతులు, అనేక మతాలు, కులాలు కలిగిన భారతదేశంలో అందరికీ సమన్యాయం కలిగే విధంగా డా.



బి.ఆర్.అంబేద్కర్ నాయకత్వంలో 1950 జనవరి 26న రూపుదిద్దుకున్న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది.సింగరేణి సంస్థ రాష్ట్ర, దేశ ప్రగతిలో చేదోడు వాదోడు గా ఉంటు సంస్థ చైర్మన్ ఢ మేనేజింగ్ డైరెక్టర్ మార్గనిర్దేశంలో, డైరెక్టర్ ల పర్యవేక్షణలో ఆర్జీ–2 ఏరియా నిర్దేశించిన లక్ష్యానికి చేరువలో ఉంది దీనికి అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగుల సమిష్టి కృషి ఎంతో ఉందన్నారు. ఈ ఒరవడి ఇలాగే కొనసాగించి సంస్థ తద్వారా రాష్ట్ర, దేశ ప్రగతి పురోభివృద్దికి బాటలు వేయాలన్నారు. సంస్థ ఉత్పత్తి మాత్రమే కాక నిరుద్యోగ యువతకు ఉచిత డ్రైవింగ్, మహిళలకు కుట్టు శిక్షణ, కంప్యూటర్, మగ్గం, జూట్ బ్యాగుల తయారీ లాంటి ఉచిత శిక్షణనిచ్చి తమ కాళ్ళ మీద తాము నిలబడేలా ప్రోత్సహిస్తుందన్నారు. పర్యావరణ పరిరక్షణకు ఉచిత మొక్కలిస్తు తోడ్పడుతుందన్నారు.సామాజిక బాధ్యత, సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఒకే కుటుంబం, ఒకే లక్ష్యం, ఒకే గమ్యం సింగరేణి స్ఫూర్తిగా నిలుస్తుంది. అనంతరం ఏరియాలోని ఉత్తమ ఉద్యోగులుగా ఎన్నికైన వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ వేడుకలలో గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆర్జీ–2 బ్రాంచి సెక్రటరీ జిగురు రవిందర్, సేవా సమితి అధ్యక్షురాలు బండి వనజా –వెంకటయ్య, ఎస్ఓటు జీఎం దంపతులు మాలోత్ లీలావతి–రాముడు, అధికార ప్రతినిధి అరవింద్ రావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, ఏజిఎం సుజన్ మెహ్రా, ఎఫ్అండ్ఎ డిజిఎం వెంకట్ రామచంద్ర, సివిల్ డీజీఎం బాలరాజ్, సీనియర్ ఎస్టేట్ ఆఫీసర్ సునీత, వర్క్ షాప్ డిజిఎం రాంరెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ్ హరిజన్ మొదలగు వివిధ విభాగాధిపతులు, కాలనీవాసులు పెద్ద ఎత్తున హాజరై వేడుకలను జయప్రదం చేశారు.

# రక్తదానం ఒక మహాదానం

## -మిత్రుని స్మారకార్థం రక్తదాన శిబిరం -కియా హాస్పిటల్ వైద్యులు పుల్లెల రాజేంద్రప్రసాద్

**సూర్య, సెంటినరీ కాలనీ**

రక్తదానం ఒక మహాదానమని కరీంనగర్ కియా హాస్పిటల్ నిర్వాహకులు, వైద్యులు డా.పుల్లెల రాజేంద్ర ప్రసాద్ అన్నారు. రామగిరి మండలం లద్నాపూర్ గ్రామంలో స్నేహితుడు పన్నాల సతీష్ జ్ఞాపకార్థంగా టీం–విఐపి లద్నాపూర్ ఆధ్వర్యంలో కియా హాస్పిటల్ -- రాజేంద్రప్రసాద్ రెడ్?క్రాస్ రక్తనిధి కేంద్రం వైద్య బృందం సహకారంతో సోమవారం రోజున లద్నాపూర్ గామపంచాయతీ ఆవరణలో రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ రక్తదాన శిబిరానికి గ్రామ యువతతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా విశేష స్పందన లభించింది. సుమారు 100 మంది స్వచ్ఛంద రక్త దాతలు ముందుకు వచ్చి రక్తదానం చేసి కార్యక్రమాన్ని విజయవంతం



చేశారు. రక్తదాతలకు ముందుగా వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం సురక్షితంగా రక్త సేకరణ చేపట్టారు.పన్నాల సతీష్ సేవాభావాన్ని గుర్తు చేసుకుంటూ, ఆయన జ్ఞాపకార్థంగా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమం నిర్వహించాలనే ఉద్దేశంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు టీం విఐపి లద్నాపూర్ సభ్యులు తెలిపారు. రక్తదానం ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడవచ్చని, యువత ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవ్వాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ--3 జనరల్ మేనేజర్ మధుసూదన్, గ్రామ సర్పంచ్ వనం రామచంద్రరావు, ఉప సర్పంచ్ అడ్దూరి శ్రీకాంత్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ అధికారి సతీష్, ప్రజాప్రతినిధులు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదాతలను ప్రోత్సహించారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి, శిబిర నిర్వహ ణకు సహకరించిన కియా హాస్పిటల్ -- రాజేంద్రప్రసాద్ రెడ్?క్రాస్ రక్తనిధి కేంద్రం వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగి స్తామని టీం విఐపి లద్నాపూర్ సభ్యులు వెల్లడించారు.

# సిరిసిల్లలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. కులాలకు మతాలకు అతీతంగా వాడవాడల త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో జాతీయ జెండా లను నింగికి ఎగురవేశారు.గణతంత్ర దినోత్సవ వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ఘనంగా జరిగాయి. కులాలకు మతాలకు అతీతంగా ప్రభుత్వ,ప్రైవేటు సంస్థలలో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. సిరిసిల్ల గాంధీ చౌక్ వద్ద మున్సిపల్ కమిషనర్ ఖాదర్ పాషా జాతీయ జెండాను ఎగరవేశారు. పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ ఖాదర్ బాషా,ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ వెంకటేశ్వర్లు,డీఎస్పీ కార్యాలయంలో డిఎస్పి నాగేంద్ర చారి,సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్లో సీఐ కృష్ణ జాతీయ జెండాలను ఎగరవేశారు.సిరిసిల్ల చేనేత వస్త్ర వ్యాపార సంఘ భవనంలో అధ్యక్షుడు తాటిపాముల దామోదర్, పట్టణ పద్మశాలి సంఘ భవనంలో అధ్యక్షుడు దూడం శంకర్ త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు.చేనేత సహకార సంఘంలో అధ్యక్షుడు ఆడెపు భాస్కర్, పద్మశాలి కళ్యాణ భవనంలో అధ్యక్షుడు గుల్లపెల్లి శ్రీనివాస్, సహకార అర్బన్ బ్యాంక్ లో అధ్యక్షుడు రాపల్లి లక్ష్మీనారాయణ,సహకార విద్యుత్ సరఫరా సంస్థ సెస్ లో చైర్మన్ చిక్కాల రామారావు జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు. సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్ వద్ద అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆకుల జయంత్,టౌన్ క్లబ్ లో అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ త్రివర్ణ పతాకాలని ఆవిష్కరించి విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్స్ పంపిణీ చేశారు.సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంప్





కార్యాలయంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ భవనంలో భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య జాతీయ జెండాను ఆవిష్కరణ చేయగా,భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి జెండా ఆవిష్కరణ చేశారు.జిల్లా గ్రంథాలయంలో అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ గౌడ్ జాతీయ పథకావిష్కరణ చేశారు.భారత కమ్యూనిస్టు పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో కార్మిక భవనంలో జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడెపు రవీందర్ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు.జెండాకు వందనం చేసి స్వీట్ పంపిణీ చేశారు.

# బార్డర్ లో సైనికులవలె కార్మికులు పనిచేస్తున్నారు

## - కమిషనర్ మహమ్మద్ అయాజ్

**సూర్య జమ్మికుంట**



బార్డర్లో సైనికులు దేశాన్ని రక్షిస్తే మున్సిపాలిటీలో సపాయి కార్మికులు ప్రజల ఆరోగ్యానికి కాపాడుతున్నారు అని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. సోమవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్మికులకు దుస్తులు, పలు వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ చేసే వృత్తిలో నిబద్ధతతొ పని చేసే వారికి చేసే వృత్తిని గౌరవించి, తీసుకున్న జీతానికి న్యాయం చేసినప్పుడే ఆ వృత్తికి మనం సార్థకత అందించినట్లు ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నుండి జమ్మికుంట మున్సిపల్ కార్మికులు భేష్ అని కితాబు వచ్చింది అంటే ఆది కేవలం మీరు చేసిన సేవలేనని, కార్మికులకు ఈ ఎస్ ఐ, ఈ. పి.ఎఫ్ అందరికీ. చెల్లిస్తూ, మున్సిపాలిటీలో ప్రజల ఆరోగ్యం కోసం ఎండ, వాన, చలి అని తేడా లేకుండా సైనికుల వలె సేవ అందిస్తున్న కార్మికులు అని ఆయన అన్నారు. అనంతరం కార్మికులకు రెండు జతల దుస్తులు, రెండు టవల్స్, డజన్ కొబ్బరినూనె బాటిళ్లు, డజన్ సంతూర్ సబ్బులు, డజన్ బట్టల సబ్బులను అందించారు. అనంతరం 10 మంది కార్మికులను ఉత్తమ ఉద్యోగి (కార్మికుడిగా) గుర్తించి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ వికాస్, ఎస్.ఐ సదానందం లతో పాటు మున్సిపల్ జవాన్లు, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

# ఐ. వి. వై విద్యా సంస్థలలో దేశభక్తి తారలతో మెరిసిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ;

## - విద్యతో పాటు విలువల పండుగగా విద్యార్థుల ప్రదర్శనలు

**సూర్య కొత్తపల్లి ;**



నగరంలో సీతారాంపూర్ లోని ఐ. వి. వై విద్యాసంస్థలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ,పాఠశాల వ్యవస్థాపకులు పసుల మహేష్ , డైరెక్టర్ పసుల జయశ్రీ , ప్రిన్సిపల్ కోల మాలతి ఆధ్వర్యంలో సంస్కృతిక , సృజనాత్మకత , మరియు విద్యార్థుల ప్రతిభతో అట్టహాసంగా జరిగాయి.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ దేశ జెండా రంగులతో కళకళలాడింది . వ్యవస్థాపకులు పసుల మహేష్ గణతంత్ర దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను సృజనాత్మకంగా విద్యార్థులకు వివరించారు . గణతంత్ర దినోత్సవ అంటే కేవలం జెండా ఆవిష్కరణ మాత్రమే కాదు . మన హక్కులు , బాధ్యతలు మరియు దేశ సేవ పట్ల మన కర్తవ్యాన్ని గుర్తుచేసే రోజు అని వారు పేర్కొన్నారు . ఈ వేడుకల్లో విద్యార్థులు దేశభక్తి గీతాలు , నృత్య ప్రదర్శనలు , డ్రామాలు , ఎస్సే రైటింగ్ , డిబేట్ , టెడ్ ఎడ్ , మరియు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలలో తమ ప్రతిభను చాటారు . చిన్నారులు భారతదేశంలోని వివిధ రాష్ట్రాలకు కాకుండా ప్రపంచంలోని వివిధ దేశాల సంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబించేలా వస్త్రధారణతో ఆకట్టుకున్నారు .గెలుపొందిన విజేతలకు పాఠశాల చైర్మన్ మెడల్స్ , మరియు ప్రశంసా పత్రాలు అందజేసి వారిని అభినందించారు.విద్యార్థుల్లో దేశభక్తి , ఐక్యత , మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే విధంగా ఈ కార్యక్రమం నిలిచి పాఠశాల ఆవరణం అంతా పండుగ వాతావరణం నెలకొంది .

# విజన్ హై స్కూల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య కొత్తపల్లి**

కరీంనగర్ లోని విజన్ హై స్కూల్ లో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల కరస్పాండెంట్ సిరిపురం ప్రసాద్ పాల్గొని విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. మరియు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రీ ప్రైమరీ విద్యార్థులకు నిర్వహించిన ఆటపాటల్లో గెలిచిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల యొక్క దేశభక్తుల వేషధారణ, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సంద వేణి వెంకట్ , ప్రిన్సిపాల్, ఇంచార్జ్ ,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహోన్నత వ్యక్తుల ఆశయాలను కొనసాగించాలి

## - జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి

**సూర్య చొప్పదండి**

దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహోన్నత వ్యక్తుల ఆశయాలను కొనసాగించాలి అని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా చొప్పదండి పట్టణ బి ఆర్ ఎస్ అధ్యక్షులు బత్తిని సంపత్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఎందరో మహనుభావుల త్యాగాల ఫలితంగా మనకు స్వాతంత్ర్యం వచ్చిందని, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల ప్రజలు అన్ని రకాల లబ్ది పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సాంబయ్య, మాచర్ల సౌజన్యవినయ్ కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ ఆరేల్లి చంద్రశేఖర్, వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి, మాజీ కౌన్సిలర్లు కొత్తూరు మహేష్, మాడూరి శ్రీనివాస్, నలుమాచు రామకృష్ణ, లోక రాజేశ్వర్ రెడ్డి, ఎం డి అజ్జు, సీపెల్లి గంగయ్య, గండి జీవన్, గోవులకొండ



శ్రీనివాస్, అమరగొండ తిరుపతి, మంద నర్సయ్య, మావురపు మహేష్, పెద్దెల్లి అనీల్, పొరండ్ల నితీష్, రాజరమేష్ పాల్గొన్నారు.

## చెత్త సేకరణకు చెత్త బుట్టలు...

**- ఇంటింటికి చెత్త బుట్టలు పంపిణీ...**

**- పరిశుభ్రతపై అవగాహన కల్పించిన సేవాలాల్ తండా నూతన పాలకవర్గం...**

**సూర్య, ముస్తాబాద్**



గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు మండలంలోని సేవాలాల్ తండా గ్రామపంచాయతి ఆవరణ లో నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో చెత్త బుట్టల పంపిణీ చేశారు.వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ...గ్రామీణ పల్లె ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచాలని భావనతో ప్రతి ఇంటికి చెత్త బుట్టలను పంపిణీ చేయడం జరిగినది.ఈ బుట్టల ద్వారా చెత్తను సేకరించి,పారిశుధ్యాన్ని మెరుగు పరచడానికి గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో ఇంటింటికి ఉచితంగా చెత్త బుట్టలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. చెత్తను వీధుల్లో పారవేయకుండా, కేవలం బుట్టలలోనే వేసి గ్రామపం చాయతీ వాహనాలకు అందించాలని ప్రజలకు సూచించారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం మరియు పరిసరాల పరిశుభ్రత కోసం ఈ కార్యక్రమాలు ఒక ముందడుగు అని అన్నారు.భూక్య సరిత, కట్ల వేణు, లకావత్ శ్రీనివాస్ నాయక్, లకావత్ నర్సింలు,మూడవత్ రెడ్డి,మూడవత్ నవీన్, గ్రామ ప్రజలు,తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బైక్ ఢీ - ఆటో బోల్తా...

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణ శివారులోని కేసీ క్యాంపు వద్ద వరంగల్ - కరీంనగర్ రాష్ట్ర రహదారి పై వేగంగా వస్తున్న మోటార్ సైకిల్ ఎదురుగా వస్తున్న ఆటోను సోమవారం ఢీ కొనడంతో ఆటో బోల్తా పడి అందులో ప్రయాణిస్తున్న నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటనలో గాయపడ్డ నలుగురిని 108 లో హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. కాగా ఢీ కొట్టిన మోటార్ సైకిల్ వాహనదారుడు ఆగకుండా వెళ్ళిపోయాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్ 1

## విజేతలకు బహుమతులు అందజేత..

**సూర్య, బోయినపల్లి.**

మండలం మల్లాపూర్ లో జరిగిన క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్ 1 అట్టహాసంగా జరిగింది. ఇందులో భాగంగా ప్రశాంత్ 11 , శేఖర్ వారియర్స్ ఫైనల్ కు చేరగా విజేతగా శేఖర్ వారియర్స్ నిలిచారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఇట్టి కార్యక్రమానికి సర్పంచ్ మడ్డపెల్లి తులసి గంగయ్య, ఉప సర్పంచ్ ఎడపల్లి తిరుపతి , వార్డు మెంబర్స్ మునిందర్ , లక్ష్మణ్ , గంగయ్య, ప్రత్యూష అరుణ్, జయంత్, శ్రావణి ప్రసాద్, నితిన్, చాందు సంఘాల నాయకులు , యంగ్ స్టార్ యూత్ ప్రెసిడెంట్ వినోద్ కుమార్ ,శేఖర్ ,నరేష్ ,ప్రశాంత్, మనోజ్ ,అరుణ్ ,అనిల్, మురళి ,నరేష్ ,ప్రతాప్ ,లక్ష్మణ్ జితేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఉద్యోగిగా సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్

**సూర్య, జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపల్ పరిధిలో సానిటరీ ఇన్స్ పెక్టర్ గా పనిచేస్తున్న పి మహేష్ ఉత్తమ ఉద్యోగిగా సోమవారం కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. వార్డులలో ఉన్న చెత్తను తొలగించడంలో చెత్తను రెడ్యూస్ చేయడంలో ఆయన చేస్తున్న పలు కార్యక్రమాలకు అత్యున్నత పురస్కారం దక్కిందని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ వార్డులలో మున్సిపల్ కార్మికులు చెత్తను సేకరించి ప్రజలు ఆరోగ్యాలను కాపాడెందుకు చేస్తున్న ముఖ్య వ్యక్తులలో మహేష్ ఒకరన్నారు. ఈ పురస్కారం మహేష్ కు అందడం హర్షనీయమని ఇలాంటి మరెన్నో పురస్కాలను అందుకోవాలని మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ అన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని తిరిగి అందుకున్నారు. మహేష్ కు పురస్కారం అందడం పట్ల మున్సిపల్ కార్యాలయంలోని పలు ఉద్యోగులు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, సానిటరీ ఇన్స్ పెక్టర్ సదానందం, ఈఈ శ్రీకాంత్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## విద్యార్థులు దేశభక్తి అలవర్చుకోవాలి

**- ప్రధానోపాధ్యాయురాలు శారద**

**సూర్య,మంథని రూరల్**



మంథని మండలంలోని చిన్న ఓదాల ఎంపీపీ ఎస్ పాఠ శాలలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ప్రధానోపాధ్యాయురాలు శారద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ప్రధానఉపాధ్యాయులు శారద మాట్లాడుతూ విద్యార్థులు దేశభక్తి అలవర్చుకోవాలన్నారు.ఉపన్యాసాల అనంతరం నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్,వార్డు సభ్యులను ప్రధానోపాధ్యాయురాలు శారద,జ్యోతి లు శాలువాలతో వారిని సన్మానించారు.అనంతరం సర్పంచ్ నాగుల శారద,రాజయ్య పాఠశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీ, ఆటల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేముల శ్రావణ్ కుమార్,వార్డు సభ్యులు మెత్కు స్వప్న, సమ్మయ్య,దువాసి సదయ్య, పల్లె అర్చన, రవి, లింగాల శ్రావణ్ కుమార్, వేముల సమత,మహేష్,ముత్యాల లక్ష్మణ్, మంథని లావణ్య,రాకేష్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధార్థ స్కూల్లో వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు :

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియంస్కూల్లో సోమవారం రోజున అంగరంగ వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలలో సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మన జాతీయ పండుగల విశిష్టతను గొప్పతనాన్ని తెలుసుకోవాలని సూచించారు. మన దేశానికి స్వాతంత్రం లభించిన తర్వాత మన దేశానికి ఒక సుస్థిర వ్యవస్థ ఏర్పాటు కోసం ఎందరో మేధావుల సూచనలు, సలహాల మేరకు మన భారత రాజ్యాంగాన్ని మనం రచించుకున్న సందర్భంగా ప్రతి ఏటా జనవరి 26వ రోజున గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. ప్రతి ఒక్కరూ మన దేశాన్ని, మన నాయకులను, మన రాజ్యాంగాన్ని గౌరవించాలని తెలిపారు. తదనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పిరమిడ్స్, సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ

**సూర్య, రుద్రంగి**

రుద్రంగి మండలం మానాల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆద్య గోలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులను సోమవారం గ్రామ సర్పంచ్ బుర్ర శంకర్ గౌడ్ పంపిణీ చేశారు. దిగవత్ తండా గ్రామంలో గ్రామ సర్పంచ్ దేగావత్ సరిత - తిరుపతి లు విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేయగా హనుమాన్ తండా విద్యార్థులకు వార్డు సభ్యులు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ శంకర్ గౌడ్ మాట్లాడుతూ ఆద్య గోలి ఫౌండేషన్ ద్వారా మానాల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్కూల్ బ్యాగులను అందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఆధ్యాగోలి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ గోలి మోహన్ కు మానాల తోపాటు గిరిజన గ్రామాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మానాల ఉపసర్పంచ్ దాసరి అశోక్, వార్డు సభ్యులు లక్కాకుల రమేష్ తో పాటు గోలి ఫౌండేషన్ సభ్యులు గోలి దేవయ్య, మాజీ వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య, గోలి రవి తోపాటు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన జాతీయ పతాకం



**సూర్య, వెల్గటూర్**

మండల వ్యాప్తంగా77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి.మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.దేశ భక్తి గీతాలు జాతీయ స్ఫూర్తిని కలిగించాయి.ప్రతి వ్యక్తి లో జాతీయ భావం ఉప్పొంగింది.ప్రజలందరూ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్ ఆర్.శేఖర్,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ వెంకటప్రసాద్,పోలీస్ స్టేషన్లలో సబ్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్,మండల విద్య వనరుల కేంద్రంలో ఎంఈఓ బోనగిరి ప్రభాకర్, వెన్నెల సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం తులసీమత,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా.తేజశ్రీ,వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ గుండాటి గోపిక-జితేందర్ రెడ్డి, కుమ్మరిపల్లి మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ క్రిష్ణప్రసాద్,మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలలో ప్రిన్సిపాల్ హరిత ,వివిధ గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## మహాత్మా గాంధీ నేషనల్ సర్వీస్ అవార్డు 2005 గ్రహీత కురుమరత్న చిగుర్ల శ్రీనివాస్ కురుమ

**సూర్య, కొత్తపల్లి ;**



77 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కరీంనగర్ జిల్లా పోలీస్ పేరెట్ గ్రౌండ్ జరిగినటువంటి 77 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కురుమరత్న చిగుర్ల శ్రీనివాస్ కురుమ కి కరీంనగర్ జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి చేతుల మీదుగా మహాత్మ గాంధీ నేషనల్ సర్వీస్ అవార్డు 2005 అందించారు. గత 25 సంవత్సరాల నుండి తను చేస్తున్నటువంటి సేవలు గుర్తించి కురుమ కులస్తులకు చేసిన చేసినటువంటి వివిధ రకాల సేవలు మరియు గొర్రెల మేకల పెంపకం దారుల. గొర్రెల కాపరులకు చేసిన సేవలు. మరియు బీసీ కుల సంఘాలలో 18 సంవత్సరాల నుండి చేస్తున్నటువంటి వివిధ ఉద్యమాలు చేస్తూ వివిధ రకాల సేవలను గుర్తించి మహాత్మా గాంధీ నేషనల్ సర్వీస్ మహాత్మా గాంధీ జాతీయ సర్వీస్ 2005 అవార్డు అందజేశారు ఈ అవార్డు గ్రహీత కురుమరత్న చిగుర్ల శ్రీనివాస్ కురుమ కరీంనగర్ జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి అభినందనలు తెలిపారు.

# భారత రాజ్యాంగం గొప్పది..

## - టీయూడబ్ల్యూజే(ఐజేయు) అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మమ్మద్ అజీమ్

**సూర్య మెట్‌పల్లి:-**

భారత రాజ్యాంగం గొప్పది అని ప్రతీ పౌరుడు రాజ్యాంగాన్ని గౌరవించాలి అని టీయూడబ్ల్యూజే(ఐజేయు) అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మమ్మద్ అజీమ్ లు అన్నారు.77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా టి యు డబ్ల్యు జే (ఐజేయూ) మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో అధ్యక్షులు బూరం సంజీవ్ జాతీయ పతాక ఆవిష్కరణ చేశాడు. అనంతరం అధ్యక్షులు బూరం సంజీవ్, మమ్మద్ అజీమ్ లు మాట్లాడుతూ ప్రతి పౌరుడు భారత రాజ్యాంగం గౌరవించాలని, దేశానికి సేవ చెయ్యాలని అన్నారు. భారత దేశం ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని



కలిగివుంది అని అన్నారు. భారతదేశానికి అతిపెద్ద భారత రాజ్యాంగం అందించడానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారని వారిని గుర్తు చేసుకున్నారు. 1956జనవరి 26 న మన రాజ్యాంగం అమలులోకి గొప్ప వ్యక్తుల కృషి వల్ల మనకు స్వేచ్ఛ,సమానత్వం,హక్కు లబించాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు మాసుల ప్రవీణ్, ఉపాధ్యక్షులు జంగం విజయ్, అఫ్రోజ్ , జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా, గౌరవ సలహాదారులు దాసం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజరీ శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ , బొల్లం రాజు, మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ సభ్యులు ఆదిల్ పాషా, రమణ ఏసమేని గణేష్, ఎండి అభిద్, సఫీ, అమ్ముల ప్రవీణ్ ,శశికుమార్,పుల్ల శ్రీనివాస్ గౌడ్,చెట్ పల్లి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# మండలంలోని 12 గ్రామాల్లో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

**ఎలిగేడు -- సూర్య**

ఎలిగేడు మండలంలోని సుల్తాన్?పూర్ గ్రామంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకల సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ విలువలు, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాపయ్య, ఉపసర్పంచ్ రమేష్ రావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి శివ, వార్డు సభ్యులు కవిత--రాజు, మమత--రాయుడు, సత్యం, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తి నినాదాలతో వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు

# ఒకచోట మువ్వన్నెల మూడు జెండాల ఆవిష్కరణ.. వచ్చేసారి రెండు జెండాలే...

**సూర్య జూలపల్లి**

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో ఒకే చోట మూడు రంగుల మూడు జెండాల ఆవిష్కరణ ఇదే చివరిది కానుంది. వివరాల్లోకి వెళ్తే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనంలోనే వ్యవసాయాధికారి కార్యాలయం, గ్రంథాలయం కొనసాగుతుంది. ఇలా మూడు కార్యాలయాలు ఒకే చోట ఉండడంతో వరుసగా మువ్వన్నెల మూడు జెండాలు ప్రతిసారి ఒకేసారి ఆవిష్కరిస్తారు.కన్నుల విందుగా కనిపించే అపురూప దృశ్యం ఇదే చివరిసారి కానుంది ఇందుకు కారణం గ్రంథాలయాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలోకి త్వరలోనే మార్చనున్నట్లు గ్రంథాలయాధికారి మౌళి తెలిపారు.వచ్చే 15 ఆగస్టున ఆవిష్కరించేది రెండు జెండాలేనని మూడు జెండాల ఆవిష్కరణ దృశ్యం ఇక కనపడదని ప్రజా ప్రతినిధులు, పాఠకులు,రైతులు,మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.సోమవారం జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మువ్వన్నెల మూడు జెండాలు వ్యవసాయ అధికారిని ప్రత్యూష, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీనియర్ ఉద్యోగి గుండు కరుణాకర్, గ్రంథాలయాధికారి మౌళి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాతకుల అనూష,సంఘం మాజీ డైరెక్టర్లు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాతకుల అనిల్,ఉప సర్పంచ్ మహేష్,వార్డు సభ్యులు, గీస స్వప్న, పాతకుల జ్యోత్స్న, బాణాల సులోచన,అంకూస్ బిజెపి జిల్లా నాయకులు అమరగాని ప్రదీప్ కుమార్, బాలాజీ సింగ్,బండి స్వామి,ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగాన్ని జీవన విధానంగా పాటించాలి

## - హెచ్ఎం డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజిరెడ్డి

**సూర్య చొప్పదండి**



చొప్పదండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. వందేమాతర గేయం 150 వసంతాన్ని పురస్కరించుకొని గీతాలాపన చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ రాజ్యాంగం ప్రతి పౌరుడి జీవన విధానంగా పాటించాలని పిలుపునిచ్చారు.రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజికంగా, ఆర్థికంగా,రాజకీయంగా వెనుకబడిన అణగారిన వర్గాల అభ్యున్నతకై అనేక ప్రాధాన్యతలను రాజ్యాంగంలో పొందుపర్చారన్నారు. రాజ్యాంగం ఎంత మంచిదైనప్పటికీ చెడు వ్యక్తుల చేతుల్లో ఉంటే నిష్ప్రయోజనకరమనీ, అందుకోసం విద్యార్థులు రాజ్యాంగాన్ని ఔపోసాన పట్టి ప్రజాస్వామ్యాన్ని మంచి పాలకుల చేతిలో పెట్టి మహనీయుల ఆశయాలకు జీవం పోయాలన్నారు.యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ మాట్లాడుతూ జనవరి 26 నూటనలబై కోట్ల భారతీయుల విశ్వాసానికి,స్వేచ్ఛకు, సమానత్వానికి, సౌభ్రాతృత్వానికి న్యాయానికి ప్రతీక అన్నారు.పేదవాడి ఆలోచనలకు ప్రాధాన్యత కల్పిస్తూ,చిన్నారుల కలలకు రక్షణ కల్పిస్తూ, స్త్రీలకు గౌరవాన్ని అందిస్తూ, కరణగారిన వర్గాలకు గుర్తింపునిస్తూ,ప్రతి భారతీయుడికి సమాన విలువను రాజ్యాంగం ఆపాదిస్తుందన్నారు.పిడి కృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ఉన్నత చదువులు చదివి అత్యున్నత జ్ఞానం సమూపార్జించి సమాజంలోని రుగ్మతలను నిర్మూలించి భారత్ ను విశ్వ గురువుగా నిలపాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు..

# తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అతికం రాజశేఖర్ గౌడ్ కు ఘన సన్మానం ..

**సూర్య బోయినపల్లి ..**

తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా నియామకమైన అతికం రాజశేఖర్ గౌడ్ ను బోయినపల్లి మండల కేంద్రంలో వారి ఆత్మీయ మిత్రులు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భవిష్యత్తులో వార్డు సభ్యుల సంక్షేమ లక్ష్యంగా నిరంతరం పనిచేయాలని, గ్రామీణ ప్రాంతాలలో సేవలు మరింత విధంగా చేయాలని, భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని కోరుకుంటున్నాట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బూరుగు పల్లి ఉప సర్పంచ్ కళ్లేపల్లి చంద్రయ్య,వార్డు సభ్యులు అక్కరాజు తిరుపతి, బత్తిని అనిల్ గౌడ్,సీనియర్ జర్నలిస్ట్ గడ్డం తిరుపతి, నాయకులు అతికం చంద్రయ్య,వారి స్నేహితులు బోయిని వేణు యాదవ్, పొత్తూరి సురేష్ బాబు, ఎడపల్లి వంశీ, తాళ్లపల్లి గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# ఢిల్లీలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎన్‌సీసీ కేడెట్ అభిరామ్

**ఎలిగేడు - సూర్య**

ఎలిగేడు మండలంలోని సుల్తాన్?పూర్ గ్రామానికి చెందిన అక్కనపల్లి నాగరాజు--శివజ్యోతి దంపతుల కుమారుడు అక్కనపల్లి అభిరామ్ ఢిల్లీలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎన్?సీసీ కేడెట్?గా పాల్గొని గ్రామానికి గర్వకారణంగా నిలిచాడు. 9 బెటాలియన్ తెలంగాణ, కరీంనగర్ ఎన్?సీసీకి చెందిన అభిరామ్, కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ ఏకే. జయంత్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే క్యాంప్ (=ణజ) విధుల్లో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా లెఫ్టినెంట్ కల్నల్ ఏకే. జయంత్ మాట్లాడుతూ, ఢిల్లీలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో తెలంగాణ రాష్ట్రం నుంచి, ముఖ్యంగా కరీంనగర్ 9 బెటాలియన్ ఎన్?సీసీకి చెందిన కేడెట్ పాల్గొనడం ఎంతో గర్వకారణమని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో నిర్వహించిన రిపబ్లిక్ డే వేడుకల్లో అభిరామ్ తన క్రమశిక్షణ, ఐక్యత, దేశభక్తిని ప్రదర్శించి ప్రశంసలు అందుకున్నాడు. అభిరామ్ యొక్క అంకితభావం, క్రమశిక్షణ, నిరంతర శ్రమకు ఇది నిదర్శనమని గ్రామస్తులు కొనియాడారు. ఢిల్లీలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం ద్వారా అభిరామ్ తన కుటుంబానికి మాత్రమే కాకుండా సుల్తాన్?పూర్ గ్రామానికి కూడా మంచి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చాడని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువత అభిరామ్?కు శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందనలు తెలిపారు.

# బిసి అండ్ ఓబిసి కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ లో పనిచేసే బిసి అండ్ ఓబిసి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ బిసి అండ్ ఓబిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు అమీర్ శెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి కి వినతి పత్రం అందచేశారు. ముఖ్యంగా బీసీ లైజన్ సెల్ ఆఫీస్ హెడ్ ఆఫీస్ లో ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న ఏరియాలలో బిసి లైజన్ ఆఫీసర్లను వెంటనే నియమించాలని, ప్రతి ఏరియా నందు బిసి ఓ బి సి ఎంప్లాయిస్ కు సింగరేణి క్వార్టర్ ఆఫీస్ కొరకు రోజువారి కార్యక్రమంలో వాడుకోవడానికి కేటాయించాలని, అలాగే జ్యోతిరావు పూలే జన్మదినంకు ఒక లక్ష రూపాయలను ప్రతి ఏరియాకు కేటాయించి ఘనంగా జ్యోతిరావు పూలే జన్మదినం జరపాలని, 12 సింగరేణి ఏరియాలలో జ్యోతిరావు పూలే విగ్రహాన్ని జిఎం ఆఫీస్ లో నందు స్థాపించాలని, అధికారులకు పెర్ఫార్మెన్స్ రిలేటెడ్ పేమెంట్ వారి యొక్క జీతభత్యంలో ఒక భాగం కాబట్టి కోల్ ఇండియాలో అధికారులకు చెల్లించిన విధంగా సింగరేణిలో కూడా ఆర్థిక సంవత్సరం 2022-23, 2023-24, 2024-25 సంవత్సరాలకు పెండింగ్ లో ఉన్న పెర్ఫార్మెన్స్ రిలేటెడ్ పేమెంట్(పి.ఆర్.పి) వెంటనే అధికారులకు చెల్లించాలని, తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ నల్లపూరి రమేష్, వెన్నం వెంకటేశ్వర్లు, వెంకటరమణ, ప్రకాష్, నరేంద్ర బాబు, హరీష్, శ్రవణ్ గౌడ్ మొదలగు సభ్యులు పాల్గొన్నారు.

# పద్మశాలీలకు అండగా పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయరమణారావు

## - చేనేత సంఘం కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 10 లక్షల నిధులు మంజూరు

## - ఎమ్మెల్యే విజ్జన్న చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య - సుల్తానాబాద్**

పద్మశాలీలకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అండగా ఉన్నారని పెద్దపల్లి పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మేరుగు యాదగిరి అన్నారు. పట్టణంలోని గాంధీ నగర్ లో గల శ్రీనివాస చేనేత సహకార సంఘం కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 10 లక్షలు నిధులు మంజూరు చేసిన సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజ్జన్న చిత్రపటానికి గాంధీనగర్ పద్మశాలీలు కుల బాంధవులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ గత 10 ఏళ్లుగా పాలకులు పద్మశాలి కులస్తుల ఓట్లు వేయించుకోవడమే తప్ప కులస్తులకు సంక్షేమానికి చేసిందేమీ లేదని అన్నారు. పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పెద్దపల్లి ఎమ్మెల్యే విజ్జన్న ను అడగగానే సంఘం కాంపౌండ్ వాల్ కు నిధులు మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా గణతంత్ర వేడుకలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**

పెద్దపెల్లి మండల పరిషత్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎంపిడిఓ శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ రవి కుమార్, ఏపీఓ రమేష్ బాబు, ఏపిఎం శైలజ శాంతి, జె ఈ రాజయ్య, సిబ్బంది ఉన్నారు.

**- వ్యవసాయ మార్కెట్ లో...**

వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప తో కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు. గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించి అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, కమిటీ సభ్యులు





అర్థిదారులు హమాలీలు పాల్గొన్నారు.

**- ఆర్టీవో కార్యాలయంలో...**

జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్టిఓ రంగారావు జెండా ఎగురవేసి జండాకు వందనం చేసి గీతాలాపన చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం వి ఐ, ఏ ఎం వి ఐ లు, సిబ్బంది ,తదితరులు ఉన్నారు.

**- గ్రామాల్లో ఘనంగా గణతంత్ర వేడుకలు...**

మండలంలోని అన్ని గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, మాజీ వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

**- జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆధ్వర్యంలో...**

పెద్దపెల్లి జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆధ్వర్యంలో 77వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా రియల్ ఎస్టేట్ కార్యాలయం ఆవరణలో జిల్లా అధ్యక్షుడు పెగడ రమేష్ యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుబావులు దేశానికి చేసిన సేవలు, త్యాగాలు మరువలేని వన్నారు. కార్యక్రమంలో పెద్దపెల్లి ఉపాధ్యక్షులు నర్ల అంజయ్య, డా. ఓద్నల రమేష్, దేవనంది సదయ్య, ఉప్పు సాగర్ పటేల్, రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి పౌరుడికి సమాన హక్కులను కల్పించిన గొప్ప పత్రం భారత రాజ్యాంగం

### - టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాస రావు

### - జిల్లా కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రతి పౌరుడికి సమాన హక్కులను కల్పించిన గొప్ప పత్రం భారత రాజ్యాంగం అని టియూ డబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాస రావు అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రం లోని ధరూర్ క్యాంపులో గల టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసి, స్వీట్లు పంపిణీ చేసి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ మనం 1947 ఆగస్టు 15న బ్రిటీష్ పాలన నుండి స్వాతంత్ర్యం పొంది నప్పటికీ, మనకంటూ ఒక సొంత చట్టం, ఒక రాజ్యాంగం ఏర్పడింది మాత్రం 1950 జనవరి



26న అన్నారు. ఆ రోజునే మన దేశం పూర్తి స్థాయి గణతంత్ర రాజ్యంగా అవతరించిందని తెలిపారు. అందుకే ప్రతి ఏటా ఈ రోజును మనం ఎంతో గర్వంగా జరుపుకుంటాం అని వివరించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాత్రికేయులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జెంకి సంపూర్ణ చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, ఆదిల్, జిల్లా ఉపాధ్యక్షులు హైదర్ అలీ, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సంయుక్త కార్యదర్శులు గుర్రం చంద్ర శేఖర్, చింత నరేష్, కార్యవర్గ సభ్యులు మనోజ్, నరేష్, శ్రీకాంత్, తాండ్ర శంకర్ గౌడ్, జగిత్యాల పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్లాల రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శశిధర్, ఉపా ధ్యక్షులు ముసిపట్ల దేవేందర్, బద్దెనపల్లి మల్లే శం, శనిగరపు శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కదర్ల రంజిత్ కుమార్, సహాయ కార్యదర్శి గాజుల మహేష్, సీనియర్ పాత్రికేయులు వేణు గోపాల్, ప్రదీప్ కుమార్, అంజయ్య, స్వామి, లక్ష్మారెడ్డి, జిల్లా సత్యనారాయణ, ఆనంద్, ప్రవీ ణ్, సంతోష్, శ్రీనివాస్, పలువురు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

## క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేసిన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పట్టణం లోని పురాణిపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల కోరిక మేరకు సోమవారం క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జగిత్యాల టీయుడబ్ల్యూజె (ఐజేయు) ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్లాల రాజేందర్ రెడ్డి తన సొంత ఖర్చులతో విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాటా ్లడుతూ విద్యార్థులు విద్యార్థి దశలో ఉండే మంచి నడవడిక అలవర్చుకోవా లని క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని వారికి ఏ రంగంలో ఆసక్తి ఉంటే ఆ రంగం పై దృష్టి కేంద్రీకరించి ఉపాధ్యాయుల సలహాలను పాటిస్తూ ముందుకెళ్లాలని అప్పుడే జీవితం లో ఉన్నత శిఖరాలు అధిరో హిస్తారు అన్నారు. తల్లిదండ్రుల మాటలకు గౌరవిస్తూ క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తూ ఉన్నత మార్కులు సాధిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహిం చాలని పేర్కొన్నారు. తర్వాత విద్యార్థులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు ఆహుతుల్ని ఆకర్షింప చేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు తిరుపతి, ఉపాధ్యాయులు చంద్ర శేఖర్, రామకృష్ణ, కృష్ణయ్య, రమణాచారి, మంజుల వాణి, విజయ లక్ష్మి అడ్వకేట్ రేపల్లె హరికృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాల చైర్మన్ సబ్బు రాజకుమారి సతీష్ కు ఘనంగా సన్మానం

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని కొత్తపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాల చైర్మన్ రాజకు మారి సతీష్ గత రెండు సంవత్స రాల నుండి పాఠశాల అభి వృద్ధికి చేస్తున్న సేవలకు గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని గ్రామ యువకులు వారిని సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థి నాయ కుడు క్రాంతి అతని మిత్ర బృందం అంబేద్కర్ ప్రతిమ అందించారు. ఈ సందర్భంగా క్రాంతి మాట్లాడుతూ చైర్మన్ రాజకుమారి సతీష్‌లు పాఠశా లకు అస్తవ్యస్తంగా ఉన్న మరుగుదొడ్డి నిర్మాణాలను క్లాస్ రుములలో ఫర్నిచర్ ఏర్పాట్ల కొరకు కృషి చేశారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలను ప్రతి విద్యార్థిని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఆయన కోరారు. ఈ సందర్భంగా కీర్తిశేషులు కలవేని కనకయ్య స్మారకర్థం వారి కుమారుడు కలవేన అశోక్ పదవ తరగతిలో ఇప్పటివరకు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులు చాట్ల శ్రీజ, సబ్బు రామ్ చరణ్ కు నగదు రూపాయలు విద్యార్థి నాయకుడు క్రాంతి చేతుల మీదుగా అందించాడు. ఈ కార్యక్ర మంలో ఇంచార్జి ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి, మిగతా ఉపాధ్యాయ బృందం పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌కు చేరిన సత్యసాయి రథయాత్ర

**సూర్య, హుజురాబాద్**

భగవాన్ శ్రీ సత్య సాయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా సోమవారం రాత్రి హుజురాబాద్ పట్టణానికి సత్య సాయి బాబా రథయాత్ర చేరుకుంది. శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని దక్షిణ భారతదేశంలో ప్రతి పట్టణానికి తిరుగుతున్న రథయాత్ర హుజురాబాద్ పట్టణానికి చేరుకోగానే హుజురాబాద్ సత్యసాయి సేవా సమితి సభ్యులు ఘనంగా స్వాగతం పనికి పట్టణంలోని పురవీధుల గుండా భజనలు చేస్తూ, కోలాటం వృక్షాలతో, డాన్స్ మాస్టర్ శ్వేత ఆధ్వర్యంలో చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలతో రథయాత్ర సాగింది. పలువురు మహిళలు రథయాత్రకు మంగళహారతు లతో స్వాగతం పలికారు వారికి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో రథయాత్ర కన్వీన అంబరీష్ సత్య సాయి సేవ సమితి అధ్యక్షులు నార్ల రాజేందర్, అక్కినపల్లి శ్రావణ్ కుమార్ కొత్తకొండ సుభాష్ ఓం నమశ్శి వాయ షర్మిల అశ్విని రజిత సునీత శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీజీఎన్‌పీడీసీఎల్‌లో ఉత్తమ ప్రతిభకు ర్యాంకులు

**- కరీంనగర్ సర్కిల్‌కు మూడో స్థానం**

**సూర్య కరీంనగర్ టౌన్**



వరంగల్‌లోని విద్యుత్ భవన్‌లో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని టీజీఎన్‌పీడీసీఎల్ కంపెనీ స్థాయిలో వివిధ పారామీటర్లలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు ర్యాంకులను సిఎండీ ప్రకటించారు. ఈ సందర్భం గా కంపెనీ స్థాయిలో కరీంనగర్ సర్కిల్‌కు మూడో ర్యాంకు దక్కగా, మేక రమేష్ బాబుకి ఈ గౌరవం లభించింది. కరీంనగర్ టౌన్ డివిజన్‌కు కంపె నీ స్థాయిలో రెండో ర్యాంకు జంపాల రాజంకి దక్కింది. అలాగే కరీంనగర్ సబ్ డివిజన్ ఏడిఇ ఆపరేషన్ టౌన్-1 పంజాల శ్రీనివాస్ గౌడ్ కి రెండో ర్యాంకు,ఏఈ టౌన్-7 వి.సత్యనారాయణకు నాలుగో ర్యాంకు లభించింది. ఉమ్మడి కరీంనగర్ సర్కిల్‌లో ఏడిఇ హుజురాబాద్ శ్రీనివాస్‌కి మొదటి ర్యాంకు, ఏఈ టౌన్-1 పి. శ్రీనివాస్ కి మొదటి ర్యాంకు వచ్చింది. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారందరిని సిఎండీ మెమెంటో, ప్రశంస పత్రాలతో ఘనంగా అభినందించారు.

## త్రివర్ణ పథకాన్ని ఎగురవేసిన బిజెపి నాయకులు

**సూర్య గన్నేరువరం**

బిజెపి మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ రాజ్యాంగం అభివృద్ధికి ప్రతీక, ప్రజలకు అన్ని విధాలుగా రక్షణ కల్పిస్తుం దని అన్నారు, ప్రతి ఒక్కరూ వారి విధులను హక్కులను సక్రమంగా నిర్వ ర్తించాలని సూచించారు. స్వాతంత్ర సమరయోధుల నుండి స్ఫూర్తి తీసుకో వాలని,వారి ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మచ్చ బాలరాజు, మచ్చ మురళీకృష్ణ, వార్డు సభ్యులు మచ్చ సాయి కృష్ణ, ఏలేటి శ్రీకాంత్ రెడ్డి, టేకు రాజేశ్వరి-అనిల్, పుల్లెల రాము, పుల్లెల జగన్, కాంతాళ మధుకర్ రెడ్డి, సంధవేణి ప్రశాంత్, గంట గౌతమ్, వేముల రవికుమార్, గూడూరి జగన్, బొమ్మ కంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజే.. దేశ ప్రజలకు పండగా

**- ఆవునూరి దయాకర్ రావు**

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజే దేశ ప్రజ లందరికీ పండగని టిడిపి సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవునూరు దయాకర్ రావు అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని టిడిపి కార్యాలయం వద్ద జెండాను ఎగరవేశారు.వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద లౌకిక ప్రజా స్వామిక,గణతంత్ర దేశంగా భారతదేశం అవతరించిందని,రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణకు కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మచ్చ ఆంజనేయులు, బింగి వెంకటేశం,దుమల సత్యనారాయణ,ఆడెపు లక్ష్మీనారాయణ,మ్యన వెంకటేశం,జెట్టి కొమురయ్య,ప్రశాంత్,పండుగ స్వామి,వేముల సత్యనారా యణ,బేతి రవీందర్, గుజ్జె శివకుమార్,గుజ్జా అశోక్,మండల రమేష్, బొల్లి శేఖర్,గాజుల రమేష్ లు పాల్గొన్నారు.

# వాడ వాడల రెపరెపలాడినా మువ్వన్నెల జెండా

**సూర్య మెట్‌పల్లి**




డివిజన్ పరిధిలోని మెట్‌పల్లి,మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాల్లో ఆదివారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. డివిజన్ కేంద్రంలో పలు ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, కుల సంఘాలు, పలు ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలతో పాటు పలువురు మువ్వన్నెల జెండాలను ఆవిష్కరించారు. పలు చోట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మెట్?పల్లి రెవెన్యూ డివిజన్ కార్యాలయం వద్ద ఆర్డీవో శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కోర్టు ఆవరణలో మెజిస్ట్రేట్ నాగేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించి న్యాయవాదులకు బహుమతులు అందజేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నీత, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సురేష్, జాతీయ జెండా ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మోహన్, చావిడి వద్ద, మున్సిపల్ కార్యాలయం ముందు కార్మిక సంఘం అధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, డిఎస్పీ కార్యాలయం వద్ద డిఎస్పీ అడ్లూరి రాములు, సర్కిల్ కార్యాలయంలో సిఐ అనిల్ కుమార్, మెట్?పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ పోలీస్ స్టేషన్ లలో ఎస్సై లు కిరణ్ కుమార్, నవీన్, అనిల్ కుమార్, బార్ అసోసియేషన్ లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కంతి మోహన్ రెడ్డి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ గంగసాగర్, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద అధ్యక్షుడు బోయినపల్లి చంద్రశేఖర్ రావు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల వద్ద కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, టిపిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు, కొమిరెడ్డి విజయ ఆజాద్, జువ్వాడి కృష్ణారావు, పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం,మాజీ సర్పంచ్ కొమిరెడ్డి లింగ రెడ్డి,బిజెపి కార్యాలయం వద్ద డాక్టర్ రఘు, బొడ్ల రమేష్, బీజేవైఎం ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షుడు సుంకేట విజయ్, సిహెచ్ సుఖేందర్ గౌడ్, మదర్సాలో ముఫ్తీ మోయిస్ సాంజి, మర్కాజి ఇంతేజామి కమిటీ అధ్యక్షుడు అక్తర్ జానీ, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో నగర కార్యదర్శి కాసిపాక అరవింద్, మారుతి, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమిడి శివకుమార్, టిఆర్ఎస్ యువజన విభాగం సోమిడి రఘు, బంటుపేట ఆధ్వర్యంలో బిట్లుగు కార్తీక్,గీత కార్మిక పారిశ్రామిక సంఘం అధ్వర్యంలో అధ్యక్షుడు పూదరి సుధాకర్ గౌడ్, పలు చోట్ల కాంగ్రెస్ నాయకులు పూదరి నర్సగౌడ్, మహ్మద్ షాకీర్ సిద్ధికి జాతీయ జెండా ను ఆవిష్కరించారు.పలు ప్రాంతాల్లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో యువజన సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వాడవాడలా ఎగిరిన మువ్వన్నెల జెండా

**-ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**సూర్య - సుల్తానాబాద్**



భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెలాడింది. సుల్తానాబాద్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో సిఐ సుబ్బారెడ్డి, మున్సిఫ్ కోర్టులో జడ్జి దుర్గం గణేష్, తహశీల్దార్ కార్యాలయం లో తహశీ ల్దార్ బషీరొద్దీన్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ దివ్యదర్శన్ రావు, మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ రమేష్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో కార్యాలయంలో ప్రత్యేక అధికారి , నెహ్రూ విగ్రహం వద్ద సీనియర్ జర్నలిస్ట్ సామల హరికృష్ణ, గాంధీ విగ్రహం వద్ద రిటైర్డ్ టీచర్ దూడం భూమయ్య లతో పాటు పట్టణంలోని వివిధ వార్డులలో జాతీయ పతాకాన్ని ఎగురవేశా రు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత రాజ్యాంగం కోట్లాది భారతీయుల స్వేచ్ఛా గళం అని, ఎందరో మహనీయుల త్యాగఫలం రాజ్యాంగం మనకు ఇచ్చిన వరం అని అన్నారు. పలు పాఠశాలల్లో దేశభక్తిని చాటి చెప్పేలా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. అలాగే మండలం లోని వివిధ గ్రామాలలో వాడవాడలా, ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా జరుపుకున్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య మల్లాపూర్**

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుగ్గిళ్ల రాజశేఖర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారి లావణ్య, ఏఎంసి చైర్మన్ అంతడపుల పుష్పలత నర్సయ్య, సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి, ఉప సర్పంచ్ గడ్డం సోమరెడ్డి, మాజీ జడ్పిటీసి సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మండల బిజెపి అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, టియుడబ్ల్యుజె ఐజెయు జిల్లా కార్యవర్గ సభ్యులు నిమిషకవి రాజేష్, మండల ప్రధానకార్యదర్శి బద్దం శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు సబావత్ మల్లేష్, సభ్యులు సింగిరెడ్డి అశోక్ రెడ్డి, బద్దం రాంచంధర్ రెడ్డి, వాసం మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఈతరం యువజన సంఘం అధ్యక్షులుగా ఎస్పీ శ్రీనివాస్ గౌడ్

**సూర్య ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి గ్రామ ఈతరం యువజన సంఘం అధ్యక్షులు గా సుదగోని (ఎస్పీ)శ్రీనివాస్ గౌడ్ ఎన్నికయ్యారు.నూతన కార్యావర్గ ఎన్నికలను మాజీ అధ్యక్షులు గోవికారి నరేష్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించగా అధ్యక్ష పదవికి ఓటింగ్ ప్రకారంగా ఎన్నిక జరిగింది.ఎన్నికలో సుధగోని శ్రీనివాస్ గౌడ్ గెలుపొందారు.సంఘ ఉపాధ్యక్షులుగా ఏంద్ర పవన్, ప్రధాన కార్యదర్శిగా పిల్లి వేణు, కోశాది కారిగా అరుకుటి ఎల్లయ్య, సంయుక్త కార్యదర్శి గా కుంభం రాజు, స్పోర్ట్స్, కల్చర్ కార్యదర్శి గా కేశవేణి శ్రీనివాస్ లు ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు మాజీ అధ్యక్షులు నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ఎస్పీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సంఘాభివృద్ధికి,సభ్యుల సహాయంతో యువతకు క్రీడలను ప్రోత్సాహం అందుతుందని,అదే విధంగా గ్రామ, మండల, జిల్లా స్థాయిలో టోర్నమెంట్ లో పాల్గొనేలా, ప్రతిభ కనబరిచేలా శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు కు కృషి చేస్తామని తెలిపారు. యువత చెడు మార్గాలకు దూరంగా వుండాలని, సామాజిక సేవ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు.

## హమాలీ కార్మికులకు దుస్తులు పంపిణీ

**సూర్య - సుల్తానాబాద్**



భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ మార్కెట్ యార్డులో పని చేయుచున్న హమాలీ కార్మికు లకు చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం నూతనంగా నియామకమైన హమాలీ, ఆడ కూలీలకు మార్కెట్ లైసెన్స్ మంజూరు చేసి లైసెన్స్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక శ్రేణి కార్యదర్శి నార మనోహర్, మార్కెట్ వైస్ చైర్మన్ ఉస్తేం గణేష్, డైరెక్టర్లు పల్లా వాసు, లక్ష్మీనారాయణ, అమీనొద్దెన్, కందునూరి పోశాలు, బక్కయ్య, రాజేందర్, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలోని ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య మల్యాల**



77వ గణతంత్ర దినోత్సవ పురస్కరించుకొని మల్యాల మండల కేంద్రంలో తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ వసంత మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి ఎ రఘువరన్ మార్కెట్ యార్డు కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ పోలీస్ స్టేషన్లో ఎస్సై నరేష్ కుమార్ జాతీయ జెండా ఆవిష్కరించారు మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి జనగం శ్రీనివాస్ జాతీయ జెండా ఎగరవేశారు ఆయా గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండా ఎగరవేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వాతి ఎంపీ ఓ ఆమని పాల్గొన్నారు.

## జమ్మికుంట లో ఘనంగా 77 వ గణతంత్ర వేడుకలు

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలో 77 వ గణతంత్ర వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు పలు ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలు ప్రైవేట్ కార్యాలయాలు కుల సంఘాలు యువజన సంఘాలు వృత్తి సంఘాల ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ నిర్వహించారు జమ్మికుంట పోలీస్ స్టేషన్లో సిఐ రామకృష్ణ గౌడ్ రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ వెంకటరెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పద్మావతి జమ్మికుంట మున్సిపాలిటీలో గాంధీ చౌరస్తాలో కమిషనర్ ఆయాజ్ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ పుల్లూరు స్వప్న జమ్మికుంట సొసైటీ కార్యాలయంలో సెక్రటరీ రవీందర్ మండల వనరుల కార్యాలయంలో ఎంఈఓ హేమలత ప్రభుత్వ బాలుర పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సురేష్ బాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు రిపబ్లిక్ డే సందర్భంగా పలు పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు

## అబ్బాయిలకు ధీటుగా అమ్మాయిలను చదివించండి

**- మాజీ జడ్పీటీసీ వీర్ల కవితవెంకటేశ్వర్ రావు**

**సూర్య రామడుగు**




అబ్బాయిలకు ధీటుగా అమ్మాయి లను చదివిస్తే ఉన్నతంగా రాణిస్తారని మాజీ జడ్పీటీసీ వీర్ల కవిత వెంకటేశ్వర్ రావు అన్నారు. రామడుగు మండలం వెలిచాల సరస్వతి హైస్కూల్లో 77వ రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు అబ్బాయి అమ్మాయిని ఒకేలా చూడాలని అమ్మాయిలపై వివక్ష చూపవద్దన్నారు. అమ్మాయిలను అన్నిరంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం సర్పంచ్ వీర్ల నర్సింగరావు మాజీ సర్పంచులు వీర్ల రవీందర్ రావు, కాడె శంకర్ మాజీ ఎంపీటీసీ బండపెల్లి యాదగిరి ఉపసర్పంచ్ ఎల్లమ్మల వసంత రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా సభ్యుడు వీర్ల సంజీవ్ రావు జడ్పీ కో ఆప్షన్ మాజీ మెంబర్ శుక్రొద్దీన్ పూదరి తిరుపతి చామనపల్లి రమేశ్ కల్లెపల్లి పరశురాం వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగం సాధించిన యువతకు సన్మానం

**- గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో**

**సూర్య బోయినపల్లి**



గణతంత్ర దినోత్సవం పురస్కరిం చుకుని బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో ఇటీవల ప్రభుత్వ ఉద్యోగం పొందిన ముగ్గు రిని గ్రామపం చాయతీ ఆధ్వర్యంలో సన్మానించారు. ల్యాబ్ టెక్నీషియన్ లుగా ఎర్ర గిరిధర్, వంచ మధు రెడ్డి ,ల్యాండ్ సర్వే రుగా చేపూరి పూజితలను,సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ చేపురి వెంకటేష్, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలోని యువతకు ఆదర్శంగా నిలవాలని కోరారు. గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

## సంగేశీ రాజేందర్ కు ప్రశంసా పత్రం

# అందించిన పోలీసు కమిషనర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగుండం పోలీస్ కమిషనరేట్ లో యాంటీ నార్కోటిక్ వింగ్ లో పనిచేస్తున్న కానిస్టేబుల్ సంగేశీ రాజేందర్(పిసి-2496) కు ఉత్తమ ప్రతిభ ఉద్యోగిగా ఎంపికయ్యారు. ఈ మేరకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రశంసా పత్రం అందించారు. గంజాయి, ఇతర మారక ద్రవ్యాలు పట్టుకోవడంలో ఆయన ప్రతిభ కనబర్చారు. మంథని మండలం ఆరేంద కు చెందిన కానిస్టేబుల్ రాజేందర్ ను కమిషనర్ తో పాటు అడ్మిన్ డీసీపీ కొండెల శ్రీనివాస్ అభినందించారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య రుద్రంగి**

మండల వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ పుష్పలత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సిబ్బందిలకు స్వీట్లు పంపిణీ చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏఎంసి చైర్మన్ చెలుకల తిరుపతి జాతీయ పథకాన్ని ఆవిష్కరించి మండల ప్రజలకు 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సెస్ కార్యాలయంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నటరాజ్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ మోతిరాం జాతీయ పథకాన్ని ఎగరవేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి మువ్వన్నెల జెండా ఎగరవేసి ప్రజాప్రతినిధులకు, చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. రుద్రంగి గ్రామ పంచాయితీ ఎదుట పంచాయతీ కార్యదర్శి రాందాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులకు, సిబ్బందిలకు స్వీట్లు పంపిణీ చేశారు. రైతు వేదిక వద్ద ఏఓ ప్రియదర్శిని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రెస్ క్లబ్ వద్ద ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎలిగేటి సూర్య కిరణ్



జాతీయ పథకాన్ని ఎగరవేసి విద్యార్థులకు బుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు. హనుమాన్ జంక్షన్ లో ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. బిఆర్ఎస్ కార్యాలయం వద్ద గ్రామ శాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, బిజెపి కార్యాలయం వద్ద కర్మవత్తుల వేణు కుమార్ జాతీయ పథకం ఆవిష్కరించారు. మానాల గ్రామపంచాయతీ తో పాటు గిరిజన గ్రామా ల్లో కార్యదర్శులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అన్ని గ్రామాలో ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ముఖ్య కూడల్లో నాయకులు జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు.



మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలలో సంబంధిత అధికా రులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంత గానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గండి నారాయణ, మాజీ జెడ్పిటిసి గట్ల వీరయ్య, ఏఈవో జ్యోతి, నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, తర్రె మనోహర్, ఎర్రం గంగ నర్సయ్య, వార్డు సభ్యులు పూదరి మహిపాల్, పొన్నూరు శ్రీనివాస్, ఉప్పులుటి గణేష్, ఎర్రం అరవింద్, లావుడ్య సత్య, కొమిరె శంకర్, మంచె రాజేశం, పల్లి గంగాధర్, తర్రె లింగం, మహిపాల్ రెడ్డి, మీనయ్య, తో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీ-1లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### - నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధిద్దాం - ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్

**సూర్య-గోదావరిఖని**

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ రామగుండం ఏరియా-1లో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక జిఎం కార్యాలయం, సింగరేణి జవహర్ లాల్ నెహ్రూ క్రీడా మైదానం లో జరిగిన వేడుకలకు ముఖ్య అతిథులుగా ఏరియా జిఎం డి.లలిత్ కుమార్, సేవా అధ్యక్షురాలు డి.అనిత లలిత్ కుమార్, రామగుండం రీజియన్ క్వాలిటీ జిఎం సుజాయి మంజుందర్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ దేశంలోని బొగ్గు ప్రభుత్వ రంగ సంస్థల్లో సింగరేణి కాలరీస్ ఉత్తమైన సంస్థగా నిలబెట్టిన కార్మికులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దేశ పారిశ్రామిక ప్రగతిలో ముఖ్యంగా దక్షిణ భారత దేశానికి వెలుగునివ్వడంలో సింగరేణీయులు ప్రధాన భూమిక పోషిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు ప్రతి



ఒక్కరు తమవంతు భాద్యతగా కృషి చేయాలని సూచించారు. మారుతున్న బొగ్గు అవసరాలు, డిమాండ్ నేపథ్యంలో ఉత్పాదకత పెంచి ఉత్పత్తి వ్యయం తగ్గించుకోవలసిన అవసరం ఉందని అప్పుడే సింగరేణి మనుగడ అని అన్నారు. జిడికె-11 ఇంక్లయిన్ లో రెండు కంటిన్యూఎస్ మైనర్ల ద్వారా బొగ్గు ఉత్పత్తి జరుగుతుందని, జిడికె-1 వద్ద ఏర్పాటు చేసిన కంటిన్యూయస్ ఆంబియట్ ఏయిర్ క్వాలిటి మానిటరింగ్ స్టేషన్ నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని, ప్రతిరోజు 17 మిలియన్ లీటర్ల మురుగు నీరు శుద్ధి చేసి జనగామ, సుందిళ్ల చెరువుల నుండి గోదావరి నదిలోకి నీరు పంపించే ఎస్.టి.పి ప్లాంటును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రామగుండం రీజియన్ లోని ప్రతి కార్మికుడికి, కార్మికుల కుటుంబాలకు మంచినీరు అందించేందుకు రూ.35 కోట్ల వ్యయంతో రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ బెడ్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగులు బానోత్ బాస్కర్ రావు, పి.చంద్రయ్య, ఎండి.అబ్దుల్ రహీం, బత్తుల సంపత్ కుమార్, తోడేటి సుధాకర్, తాటి మల్లేశం, కాటం రాజి రెడ్డి, కుక్కల రాజేష్ ను జిఎం ఇతర అతిథులు ఘనంగా సన్మానించి సత్కరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియు డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, సి.ఎం.ఓ.ఐ అధ్యకుడు బి.మల్లేష్, ఎస్ఓటు జిఎం చంద్ర శేఖర్, ఏరియా ఏరియా ఇంజనీరు రామమోహనరావు, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు నాగేశ్వర్ రావు, ఎసిఎంఓ డాక్టర్ అంబిక తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన ఎంఈఓకు సన్మానం

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల విద్యాధికారి మురళి నాయక్ ఇటీవల ఫిలాసఫీ ఆఫ్ ఎడ్యుకేషన్ లో డాక్టరేట్ పొందారు. ఈసందర్భంగా సోమవారం ధర్మారం ప్రభుత్వ పాఠశాలలో రిపబ్లిక్ వేడుక సందర్భంగా గ్రామ సర్పంచ్ మిర్యాల్ కార్ బాలాజీ, పాలకవర్గం ఎంఈఓ ను శాలువాతో సత్కరించి సన్మానించారు. మండల విద్యాధికారిగా పనిచేస్తూ డాక్టరేట్ పట్టా పొందడం గొప్ప విషయమని సర్పంచ్ బాలాజీ అన్నారు. విద్యార్థులను ఉన్నత విద్యా వంతులుగా తీర్చిదిద్ది విద్యాశాఖలో మరింత ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మండలంలోని పలువురు ఉద్యోగులకు ఉత్తమ అవార్డులు

**సూర్య మల్యాల**



మల్యాల మండలంలో వివిధ హోదాలో పని చేస్తున్న పలువురు ప్రభుత్వ ఉద్యోగులకు ఉత్తమ ఉద్యోగి అవార్డులు దక్కాయి. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ మైదా నంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ వీరికి ప్రశంసా పత్రాలను అందజేశారు. మల్యాల మండలం విద్యాధికారి జయసింహారావు, వైద్యాధికారి మౌనిక, మల్యాల గ్రామ పంచాయతీ కార్యదర్శి సంగేపు శ్రీకాం త్‌లు ఉత్తమ ఉద్యోగి అవార్డు పొందిన వారిలో ఉన్నారు. మండలంలోని ముగ్గురు ఉద్యోగులు ఉత్తమ ఉద్యోగి అవార్డులు పొందడం పట్ల మల్యాల మండలంలోని గ్రామాలు వివిధ పార్టీల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.



## వాడవాడలా ఎగిరిన మువ్వన్నెల జెండా

### - ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య-సుల్తానాబాద్**



భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెలాడింది. సుల్తానాబాద్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో సిఐ సుబ్బారెడ్డి, మున్సిఫ్ కోర్టులో జడ్జి దుర్గం గణేష్, తహశీల్దార్ కార్యాలయం లో తహశీల్దార్ బషీరొద్దీన్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ దివ్యదర్శన్ రావు, మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ రమేష్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో కార్యాలయంలో ప్రత్యేక అధికారి, నెహ్రూ విగ్రహం వద్ద సీనియర్ జర్నలిస్ట్ సామల హరికృష్ణ, గాంధీ విగ్రహం వద్ద రిటైర్డ్ టీచర్ దూడం భూమయ్య లతో పాటు పట్టణంలోని వివిధ వార్డులలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత రాజ్యాంగం కోట్లాది భారతీయుల స్వేచ్ఛా గళం అని, ఎందరో మహనీయుల త్యాగఫలం రాజ్యాంగం మనకు ఇచ్చిన వరం అని అన్నారు. పలు పాఠశాలల్లో దేశభక్తిని చాటి చెప్పేలా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. అలాగే మండలం లోని వివిధ గ్రామాలలో వాడవాడలా జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా జరుపుకున్నారు.

## దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహోన్నత వ్యక్తుల ఆశయాలను కొనసాగించాలి

### - జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి

**సూర్య చొప్పదండి**



దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహోన్నత వ్యక్తుల ఆశయాలను కొనసాగించాలి అని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా చొప్పదండి పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు బత్తిని సంపత్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా మనకు స్వాతంత్ర్యం వచ్చిందని, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల ప్రజలు అన్ని రకాల లబ్ది పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సాంబయ్య, మాచర్ల సౌజన్యబివినయ్ కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్, వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి, మాజీ కౌన్సిలర్లు కొత్తూరు మహేష్, మాడురీ శ్రీనివాస్, నలుమచు రామకృష్ణ, లోక రాజేశ్వర్ రెడ్డి, ఎం డి అజ్జు, సీపెల్లి గంగయ్య, గండి జీవన్, గోవుల కొండ శ్రీనివాస్, అమరగొండ తిరుపతి, మంద నర్సయ్య, మావురపు మహేష్, పెదెల్లి అనీల్, పొరండ్ల నితీష్, రాజరమేష్ పాల్గొన్నారు.

## మామిడాలపల్లిలో ఉత్సాహంగా వాలీబాల్ పోటీలు

**సూర్య, వీణవంక**

గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండలంలోని మామిడాలపల్లి గ్రామంలో మిత్ర సేన యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి. గ్రామ యువతను ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన ఈ టోర్నమెంట్‌లో పలు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి బృందం అద్భుత ప్రదర్శనతో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. సిరిపురం రాజు బృందం ద్వితీయ స్థానంలో నిలిచి రన్నరప్‌గా నిలిచింది. ఈ పోటీల్లో గెలుపొందిన జట్లకు వంగ రమేష్ - సుజాత దంపతులు షీల్డ్‌లను బహుకరించారు. క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని, యువత క్రీడల్లో చురుగ్గా పాల్గొనాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీరామోజు చంద్రమౌళి, మిత్ర సేన యువజన సంఘం అధ్యక్షులు శ్రీకాంత్, ఉపాధ్యక్షులు ప్రశాంత్, వార్డు మెంబర్ మేకల తిరుమల రాజయ్య, గ్రామ ప్రముఖులు, యువజన సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



### రామగిరి మండలంలో
# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రభుత్వ కార్యాలయంలో, గ్రామ పంచాయతీలలో, వివిధ పార్టీలు, కుల సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. రామగిరి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పర్శంది సుమన్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనాథ్, మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈఓ కొమురయ్య, స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై శ్రీనివాస్, రత్నాపూర్ రైతు వేదికలో ఏవో చిందం శ్రీకాంత్, బేగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ప్రదీప్



కుమార్, ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయలలో సర్పంచులు పల్లె ప్రతిమ- పివిరావు, కొండవేన దివ్య- సుధాకర్, రేండ్ల శారద- కుమార్, కొండ మంజుల- శ్రీనివాస్, మంథని చంటి, ఇల్లందుల సంజీవ్, చిందం మహేష్, సుంకరి మహేందర్, వనం రామ్ చందర్ రావు, పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య, వీరగోని రమాదేవి - శ్రీనివాస్, రొడ్డ మౌనిక- కుమార్, ముస్కుల నరేందర్ రెడ్డి, తాండ్ర యమునా- శ్రీనివాస్, కన్నూరి రవీందర్, ఆయా గ్రామపంచాయతీలో జాతీయ జెండాలను ఎగరవేసి సీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శైలజా రాణి, డిప్యూటీ తహసీల్దార్, మానస, ఎంపీఓ, మౌనిక, సూపరిండెంట్, దేవరకొండ ఉమేష్, ఈసీ మౌనిక, సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ ఎండి షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తిలో రెపరెపలాడిన వ్వన్నెల జెండా

**సూర్య చందుర్తి**

భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా చందుర్తి మండల కేంద్రంతో పాటు మండలం లోని అన్ని గ్రామాలలో సోమవారం రోజున ముష్వన్నెల జెండా రెపరెపలాడింది. 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతో పాటు వివిధ పార్టీల కార్యాలయాలలో కమ్యూనిటీ సంఘాలలో జాతీయ జెండా ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో సిఐ వెంకటేశ్వర్లు, తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ భూపతి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాధా వ్యవసాయ శాఖ కార్యాలయం



లో వ్యవసాయ శాఖ అధికారి దుర్గరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు వేముల సుజాత సెస్ కార్యాలయంలో సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు స్థానిక తెలంగాణ గ్రామీణ బ్యాంకు అలాగే కేడీసీసీ బ్యాంకుల ఆవరణలో ఆయా బ్యాంకుల మేనేజర్లు స్థానిక నవత విద్యాలయంలో కరస్పాండెంట్ పతిపాక నాగరాజు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ విజయలక్ష్మి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పులి సత్యము వివిధ పార్టీల కార్యాలయాలు ఆవరణలో ఆయా పార్టీల మండల అధ్యక్షులు జాతీయ పతాక ఆవిష్కరణ గావించి వేడుకలను ఘనంగా నిర్వహించారు గణతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొని మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు సిబ్బంది నాయకులు ప్రజాప్రతినిధులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు షూ, టై బెల్ట్ల పంపిణీ

**సూర్య కోనరావుపేట**



గణతంత్ర దినోత్సవం సందర్భంగా కోనరావుపేట మండలం కొలనూర్ ప్రభుత్వ పాఠశాల లో చదివే విద్యార్థులకు కొలనూర్ ప్యాక్స్ మాజీ చైర్మన్ సంకినేని రామ్మోహన్ రావు తన సొంత ఖర్చు తో షూ,టై ,బెల్టులను అందివ్వడం అభినందనీయమని సర్పంచ్ జలగం అరవింద్ రావు అన్నారు. మాజీ ప్యాక్స్ చైర్మన్ రామ్మోహన్ రావు 94 మంది విద్యార్థులకు 25 వేల విలువైన షూ లను సోమవారం అందజేశారు.అనంతరం ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు టై,బెల్టులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రోత్సహించేందుకు షూ, టై, బెల్టులు అందించినట్లు ఆయన తెలిపారు.ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆయన ఆకాంక్షించారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదివి తల్లితండ్రులకు ,గ్రామానికి పేరు తేవాలని అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా ప్రయత్నించాలని కోరారు.విద్యార్థులకు ఇంకా ఏదైనా అవసరం ఉన్న తన దృష్టికి తీసుకువస్తే ఎటువంటి సాయం అయినా చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరవింద్ రావు,ఉప సర్పంచ్ బాబు, ఉపాధ్యాయులు,వార్డ్ సభ్యులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంచార్జ్ కలెక్టర్ చేతుల మీదుగా... ప్రశంస పురస్కారం అందుకున్న ధరణి ఆపరేటర్ అనిల్

**సూర్య బోయినపల్లి**

గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో బోయినపల్లి మండల తహసిల్దార్ కార్యాలయంలో ధరణి ఆపరేటర్గా విధులు నిర్వహిస్తున్న అనిల్కు జిల్లా స్థాయి ప్రశంసా పురస్కా రం అవార్డు అందించిన జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గరిమ అగ్రవాల్.

## రిఫ్లెక్టివ్ స్టిక్కర్లు అతికించడం ద్వారా ప్రమాదాలు తగ్గుదల

**- హుజురాబాద్ ఎంవిఐ కంచి వేణు**

**సూర్య, హుజురాబాద్**



వాహనాలకు రిఫ్లెక్టివ్ స్టిక్కర్లు అతికించడం ద్వారా రాత్రి వేళల్లో రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు అన్నారు. సోమవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా హుజురాబాద్ లారీ అసోసియేషన్ సభ్యులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వాహనాలకు రిఫ్లెక్టివ్ స్టిక్కర్లు అతికించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రహదారి భద్రత నియమాలు పాటించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా రాత్రి వేళల్లో కనిపించడం కోసం రిఫ్లెక్టివ్ స్టిక్కర్లు అతికించాలన్నారు. దీనివల్ల రాత్రి వేళల్లో ప్రయాణించే వాహనాలు స్పష్టంగా ఎదుటి వారికి కనబడుతాయని, తద్వారా ప్రమాదాలను తగ్గించడం జరుగుతుందని అన్నారు. రేడియం స్టిక్కర్లు రాత్రి వేళల్లో, పొగమంచు ఉన్నప్పుడు వాహనాలు స్పష్టంగా కనిపించడానికి ట్రాక్టర్లు, ట్రక్కులు, ఆటోలకు, సైకిళ్లు, ఎడ్ల బండ్ల వెనుక భాగంలో వీటిని అతికించడం ద్వారా వెనుక నుండి వచ్చే వాహనదారులకు హెచ్చరికగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హోంగార్డు బుర్ర సురేష్, లారీ అసోసియేషన్ అధ్యక్షులు రాజయ్య, సంఘ కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**



ఉమ్మడి కరీంనగర్ జిల్లా విజిలెన్స్ అండ్ ఏపీ టీఎస్ కార్యాలయంలో 77వ రిపబ్లిక్ డే సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ మహేష్ గజపతి ఆధ్వర్యంలో ఘనంగా జెండా ఆవిష్కరణ జరిగినది.ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా బీజేపీ నేత సునీల్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



మంథని నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి చందుపట్ల సునీల్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సతీష్ యాదవ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చ గిరి రాము, రాష్ట్ర నాయకులు మట్ట శంకర్, మాజీ బీజేపీ మండల అధ్యక్షుడు జంగపెల్లి అజయ్, బీజేవైఎం నాయకులు మల్లారపు అరుణ్ కుమార్, నాయకులు బర్ల సదయ్య, వడ్లకొండ తిరుపతి, మట్ట మల్లేష్, గొట్టే సంపత్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ నియామకం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని రొంపికుంట గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులుగా పులిపాక మొండయ్య, పులిపాక బొందాలు, అధ్యక్షులుగా పులిపాక శంకరయ్య, ఉపాధ్యక్షులుగా పులిపాక మల్లయ్య, పులిపాక శంకర్, కాలెగూర తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా గొట్టే నర్సయ్య, సంయుక్త కార్యదర్శిగా గజ్జెల్లి సురేష్, ఆర్గనైజర్గా బూడిద అనిల్, సహాయ ఆర్గనైజర్లుగా పులిపాక రాయమల్లు, పులిపాక మల్లేష్, కోశాధికారిగా పులిపాక లింగయ్య, కార్యవర్గ సభ్యులుగా పులిపాక కొమురయ్య, పులిపాక రాజేశం, కల్లేపల్లి రాకేష్, గొట్టే శ్రావణ్, పులిపాక రమేష్,పులిపాక నగేష్, కలెగూర సది, గజ్జెల సంపత్లు నియమితులైనారు.

## గీత కార్మికునికి గాయాలు

**సూర్య కోనరావుపేట**

తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారిపడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు అయ్యాయి. మిడ్ మానేర్ నిర్వాసితుడుముంపు గ్రామం చింతల టానాకు గ్రామానికి చెందిన బుర్ర నందయ్య గౌడ్ రోజు మాదిరిగానే వృత్తిలో భాగంగా కనగర్తిలో తాటిచెట్టు ఎక్కుతుండగా మోకు జారి ప్రమాదవశాత్తు కిందపడడంతో కాలు విరిగి తీవ్రగాయాలయ్యాయి. ముంపు గ్రామంలో ఇంటిని కోల్పోయి ఉపాధి లేక కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో కుటుంబంతో కలిసి నివసిస్తున్నాడు. ఉపాధి లేకపోవటంతో మండలంలోని కనగర్తి గ్రామంలో తాటిచెట్లను అద్దెకు తీసుకొని కల్లు గీస్తూ ఉపాధి పొందుతున్నాడు. ఈ క్రమంలో నందయ్య సోమవారం ఉదయం రోజు మాదిరిగా కాటు చేస్తూ ఎత్తుకుండగా మోకు జారి కింద పడ్డాడు.గమనించిన తోటి కార్మికులు సిరిసిల్ల ఏరియా హాస్పిటల్కి తరలించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల వ్యాప్తంగా రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. అన్ని గ్రామాలోని గ్రామపంచాయతీల్లో సర్పంచులు జెండా ఎగుర వేయగా, ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో రిపబ్లిక్ డే వేడుకలలో భాగంగా అధికారులు జాతీయ జెండాను ఎగుర వేశారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో వరలక్ష్మీ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీఓ స్నిగ్ధ, పోలీస్ స్టేషన్లో ఎస్సై ప్రశాంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య లు జాతీయ జెండాను ఆవిష్కరించారు.ప్రభుత్వ స్కూళ్లో,కొలనూరులోని మార్గదర్శి విద్యానికేతన్ హైస్కూల్లో విద్యార్థుల వేషధారణలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

# మామిడాలపల్లి పాఠశాల విద్యార్థులకు నగదు పారితోషికం పంపిణీ

**సూర్య,వీణవంక**

వీణవంక మండలంలోని మామిడాలపల్లి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా 2024 - 2025 విద్యాసంవత్సరంలో పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పారితోషికాలను అందజేశారు. సింగాపూర్?కు చెందిన చింతల కిరణ్ రెడ్డి - విష్ణుప్రియ దంపతులు తమ కుమారుడు, కోడలి తరపున విద్యార్థుల పై చదువుల కోసం ఈ ఆర్థిక సహాయాన్ని అందించారు. పదవ తరగతిలో మొదటి ర్యాంకు సాధించిన జోగు





శ్రీనిత్యకు రూ. 15,000, ద్వితీయ ర్యాంకు సాధించిన దరిపెల్లి శ్రీశాంత్?కు రూ. 7,500 నగదును బహుకరించారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ నగదు పారితోషికాన్ని దాతల తల్లిదండ్రులు చింతల నిర్మల - శ్యామ్ సుందర్ రెడ్డి విద్యార్థులకు అందజేశారు. ప్రతి సంవత్సరం పాఠశాలలోని ఇద్దరు ఉత్తమ విద్యార్థులకు ఈ విధంగా నగదు ప్రోత్సాహకం అందిస్తామని దాతలు ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శోభారాణి, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామస్థులు పాల్గొన్నారు. విద్యార్థులను ప్రోత్సహిస్తున్న చింతల కుటుంబాన్ని గ్రామస్తులు, విద్యాశాఖ అధికారులు అభినందించారు.

# కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ జండా ఆవిష్కరణ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయి.జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం గౌరవ వందనం చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,డిసిసి అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల పోరాట



ఫలితంగా స్వతంత్రాన్ని సంపాదించుకున్నా మని,భారత దేశానికి రాజ్యాంగ ఫలాలు అమల్లోకి తీసుకొచ్చామని అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే తెలంగాణ సాధించుకుందామని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ రాజ్యాంగాన్ని తూచా తప్పకుండా పాటిస్తూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ముందుకు సాగుతుందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూపరెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గడ్డం నరసయ్య,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరు బాలరాజు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు,కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కామిని వనిత, మడుపు శ్రీదేవి కల్లూరి చందన,ఆడపు చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం నాగేపల్లి లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు హనుమాన్ నగర్ టెంపుల్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉచితంగా పరీక్ష ప్యాడ్ లు,పెన్నులు పంపిణీ చేశారు.రాబోయే వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు అవసరమైన కనీస సౌకర్యాలను కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. నేతాజీ యూత్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన వన్డే క్రికెట్ టోర్నమెంట్ లో




విజేతగా నిలిచిన టెంపుల్ యూత్ జట్టు వారికి వచ్చినటువంటి ప్రైజ్ మనీ ని హైస్కూల్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు అందజే శారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి లోనవ్వకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల చదువుకు అండగా నిలవడం మన అందరి బాధ్యత అని గుర్తు చేశారు. ఈ చిన్న సాయం వారిలో ఉత్సాహాన్ని నింపుతుందని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హైమావతి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, హనుమాన్ నగర్ టెంపుల్ యూత్ సభ్యులు నేరెళ్ల ప్రదీప్ కుమార్, మాచిడి జీవన్ ప్రసాద్, నల్ల హరీష్, పోలు అన్వేష్, ఎల్లె ప్రశాంత్, గొల్లపల్లి శ్రావణ్, పోలు సంతోష్, బొల్లంపల్లి రాజు, మల్యాల నరేష్, రహీం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కారుతో ఇద్దర్ని ఢీ కొట్టి ఆపకుండా కారుతో వ్యక్తి ఫరార్

**- ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు**

**సూర్య, నాగిరెడ్డి పేట్,**

నాగిరెడ్డిపేట్ మండల ంలోని బంజారా తండా గ్రామ సమీపంలో ఎల్లారెడ్డి వైపు నుంచి మెదక్ వెళ్తున్న కారు ఇద్దరు వ్యక్తులను ఢీ కొట్టీ కారును ఆపకుండా కారుతో వ్యక్తి పరారైనట్టు స్థానిక ఎస్సై భార్గవ్



గౌడ్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి 7 :30 గంటల ప్రాంతంలో ఎల్లారెడ్డి వైపు నుంచి మెదక్ వెళుతున్న ఎరుపు రంగు గల కారు మండలంలోని బంజారా తండా గ్రామం వద్ద రోడ్డుపై కాలినడకన వస్తున్న బంజారా గ్రామానికి చెందిన సాతల్లి బాలరాజ్ ,ఎక్కల్ దేవి అరవింద్ కుమార్ లను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడినట్టు ఆయన తెలిపారు. అరవింద్ కుమార్ కాలు విరగగా, బాల్ రాజు తీవ్రంగా గాయపడినట్టు ఎస్సై తెలిపారు. సంఘటన జరిగిన వెంటనే కారు యజమాని కారును ఆపకుండా కారుతో పరారైనట్టు ఆయన తెలిపారు. గాయపడిన క్షతగాత్రులను మండల కేంద్రంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి మెరుగైన చికిత్స కోసం వారిని మెదక్ ఆస్పత్రికి తరలించినట్టు ఆయన తెలిపారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

## నేత్ర వైద్యుడు డాక్టర్ చొక్కయ్యకు పురస్కారం

**సూర్య, హుజురాబాద్**

వైద్యరంగంలో ఉత్తమ సేవలందించిన హుజురాబాద్ పట్టణానికి చెందిన డాక్టర్ బి. చొక్కయ్యకు ప్రభుత్వం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పురస్కారం లభించింది. జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన వైద్యశాలలో సివిల్ సర్జన్ పని చేస్తున్న డాక్టర్ చొక్కయ్య అనేక సంవత్సరాలుగా వైద్య రంగంలో సేవలు అందించడంలో ఆయన కృషిని మెచ్చి పురస్కారానికి ఎంపిక చేశారు. కాగా సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. చొక్కయ్యకు పురస్కారం లభించడం పట్ల ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నారాయణ రెడ్డి, సివిల్ సర్జన్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డిప్యూటి డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు, డాక్టర్ రాజమోహన్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



## బార్డర్ లో సైనికులవలె కార్మికులు పనిచేస్తున్నారు

**- కమిషనర్ మహమ్మద్ అయాజ్**

**సూర్య జమ్మికుంట**

బార్డర్లో సైనికులు దేశాన్ని రక్షిస్తే మున్సిపాలిటీలో సపాయి కార్మికులు ప్రజల ఆరోగ్యానికి కాపాడుతున్నారు అని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. సోమవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్మికులకు దుస్తులు, పలు వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ చేసే వృత్తిలో నిబద్ధతతో పని చేసే వారికి చేసే వృత్తిని గౌరవించి, తీసుకున్న జీతానికి న్యాయం చేసినప్పుడే ఆ వృత్తికి మనం సార్థకత అందించినట్లు ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నుండి జమ్మికుంట మున్సిపల్ కార్మికులు భేష్ అని కితాబు వచ్చింది అంటే ఆది కేవలం మీరు చేసిన సేవలేనని, కార్మికులకు ఈ ఎస్ ఐ, ఈ. పి.ఎఫ్ అందరికీ. చెల్లిస్తూ, మున్సిపాలిటీలో ప్రజల ఆరోగ్యం కోసం ఎండ, వాన, చలి అని తేడా లేకుండా సైనికుల వలె సేవ అందిస్తున్న కార్మికులు అని ఆయన అన్నారు. అనంతరం కార్మికులకు రెండు జతల దుస్తులు, రెండు టవల్స్, డజన్ కొబ్బరినూనె బాటిళ్లు, డజన్ సంతూర్ సబ్బులు, డజన్ బట్టల సబ్బులను అందించారు. అనంతరం 10 మంది కార్మికులను ఉత్తమ ఉద్యోగి (కార్మికుడిగా) గుర్తించి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ వికాస్, ఎస్.ఐ సదానందం లతో పాటు మున్సిపల్ జవాన్లు, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## ఐ. వి. వై విద్యా సంస్థలలో దేశభక్తి తారలతో మెరిసిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ;

**- విద్యతో పాటు విలువల పండుగగా విద్యార్థుల ప్రదర్శనలు**

**సూర్య కొత్తపల్లి ;**

నగరంలో సీతారాంపూర్ లోని ఐ. వి. వై విద్యాసంస్థలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ,పాఠశాల వ్యవస్థాపకులు పసుల మహేష్ , డైరెక్టర్ పసుల జయశ్రీ , ప్రిన్సిపల్ కోల మాలతి ఆధ్వర్యంలో సంస్కృతిక , సృజనాత్మకత , మరియు విద్యార్థుల ప్రతిభతో అట్టహాసంగా జరిగాయి.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ దేశ జెండా రంగులతో కళకళలాడింది . వ్యవస్థాపకులు పసుల మహేష్ గణతంత్ర దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను సృజనాత్మకంగా విద్యార్థులకు వివరించారు . గణతంత్ర దినోత్సవ అంటే కేవలం జెండా ఆవిష్కరణ మాత్రమే కాదు . మన హక్కులు , బాధ్యతలు మరియు దేశ సేవ పట్ల మన కర్తవ్యాన్ని గుర్తుచేసే రోజు అని వారు పేర్కొన్నారు . ఈ వేడుకల్లో విద్యార్థులు దేశభక్తి గీతాలు , నృత్య ప్రదర్శనలు , డ్రామాలు , ఎస్సే రైటింగ్ , డిబేట్ , టెడ్ ఎడ్ , మరియు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలలో తమ ప్రతిభను చాటారు . చిన్నారులు భారతదేశంలోని వివిధ రాష్ట్రాలకు కాకుండా ప్రపంచంలోని వివిధ దేశాల సంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబించేలా వస్త్రధారణతో ఆకట్టుకున్నారు .గెలుపొందిన విజేతలకు పాఠశాల చైర్మన్ మెడల్స్ , మరియు ప్రశంసా పత్రాలు అందజేసి వారిని అభినందించారు.విద్యార్థుల్లో దేశభక్తి , ఐక్యత , మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే విధంగా ఈ కార్యక్రమం నిలిచి పాఠశాల ఆవరణం అంతా పండుగ వాతావరణం నెలకొంది .

## విజన్ హై స్కూల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య కొత్తపల్లి**

కరీంనగర్ లోని విజన్ హై స్కూల్ లో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల కరస్పాండెంట్ సిరిపురం ప్రసాద్ పాల్గొని విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. మరియు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రీ ప్రైమరీ విద్యార్థులకు నిర్వహించిన ఆటపాటల్లో గెలిచిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల యొక్క దేశభక్తుల వేషధారణ, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సంద వేణి వెంకట్ , ప్రిన్సిపాల్, ఇంచార్జ్ ,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండలం మానాల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆద్య గోలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులను సోమవారం గ్రామ సర్పంచ్ బుర్ర శంకర్ గౌడ్ పంపిణీ చేశారు. దిగవత్ తండా గ్రామంలో గ్రామ సర్పంచ్ దేగావాత్ సరిత - తిరుపతి లు విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేయగా హనుమాన్ తండా విద్యార్థులకు వార్డు సభ్యులు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు.